# ప్రజలకు సత్వర సేవలందించాలి

సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
నూతన భవనాలు త్వరగా నిర్మించాలి
రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి




2లో...

కరీంనగర్ వార్త

శనివారం 19, నవంబర్ 2022 16 పేజీలు



# ఉత్కంఠ రేపుతున్న సెస్ ఎన్నికలు

- ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అన్ని పార్టీలు
- ఎన్నికలపై దృష్టి సారించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- సిద్ధ మవుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు
- టిఆర్ఎస్ నుంచి పోటీకి అధిక సంఖ్యలో నేతలు
- ఇంకా ఖరారు కాని రిజర్వేషన్‌లు
- బకాయిలు చెల్లిస్తున్న వినియోగదారులు

2 లో..

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో సిరిసిల్ల విద్యుత్ సరఫరా సహకార సంఘం (సెస్) ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అన్ని పార్టీలు సెస్ ఎన్నికలపై దృష్టి సారించాయి. కొత్త సహకార చట్టం ప్రకారం ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడంతో ఎవరికి అవకాశం లభిస్తుందన్న ఉత్కంఠ కొనసాగుతుంది. ఈ సారి ఎన్నికలలో బిఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ చీఫ్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. దీంతో సెస్ సహకార ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు బిఎస్పీ పార్టీల అభ్యర్థులు బరిలో నిలువనున్నారు. అన్ని పార్టీలు సెస్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండడంతో ఈ సారి ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి.






# గులాబీ జెండా నీడలోనే రాష్ట్ర అభివృద్ధి

- దేశ స్వాతంత్ర్యంలో బిజెపి పాత్ర లేదు
- బిజెపిలో కుటుంబ, రాజ వంశీయుల పాలన కొనసాగుతుంది
- ప్రతిపక్షాల అసత్య ఆరోపణలు తిప్పికొట్టాలి
- ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి ప్రైవేటీకరణ చేస్తుంది
- బొగ్గు గనులను అమ్ముకోవాలని బిజెపి చేస్తుంది
- కార్యకర్తలే టిఆర్ఎస్ బలం
- టిఆర్ఎస్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో దిశ నిర్దేశం
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్
- టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు

2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా నీడలోనే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు.




జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

8 లో..

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళలు ఏదేని రంగంలో నైపుణ్యం సాధించి తమ కాళ్ల మీద తాము నిలబడుతూనే మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగి స్వయం సమృద్ధి సాధించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు. నాబార్డు వారి మైక్రో ఫ్రైజెస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలో 30 రోజుల పాటు ఉచిత కుట్టు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు.

## అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే బిజెపిలో చేరిన ఈటల

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తన అవినీతిని కప్పి పుచ్చుకునేందుకే బిజెపి కండువా కప్పుకున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థాన యాత్ర శుక్రవారం సైదాపూర్ మండలం బూడిదపల్లి, సైదాపూర్, జాగిర్‌పల్లి, చింతలపల్లి, ఎలాబోతారం మీదుగా హుజూరాబాద్ పట్టణానికి చేరుకుంది.

8 లో..




- కేసీఆర్ అవినీతిపై ఈటల ఎందుకు మాట్లాడడం లేదు
- బంగారు తెలంగాణనా... బార్ల తెలంగాణనా..?
- ఎనిమిదేండ్ల కెసిఆర్ పాలనలో అభివృద్ధి శూన్యం
- కాళేశ్వరం ప్రాజెక్టులో రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లకు వాటాలు
- అవినీతి చేయ్యకపోతే... కేసీఆర్ అవినీతిని బయటపెట్టు ఈటల
- వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

# గులాబీ జెండా నీడలోనే రాష్ట్ర అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంను జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణరావు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ... రాజకీయ ప్రత్యర్థులపై యుద్ధం కొనసాగించాలని, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల పాలనలో తెలంగాణలో అలజడి ఉండేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రశాంత వాతావరణం ఉందన్నారు. 27 ఏప్రిల్ 2001 టిఆర్ఎస్ పార్టీ అవిర్భవించిందన్నారు. నాటి నుండి 2014 తెలంగాణ సాధించే వరకు ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. లాభాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్, కార్పోరేట్ సంస్థలకు మోడి ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తుందన్నారు. ఎల్ఐసిని కూడా ప్రైవేట్‌పరం చేయ్యాలని చూడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధికి నిధులు ఇచ్చే సంస్థ ఎల్ఐసిని ఎందుకు అమ్మాలని బిజెపి చూస్తోందో బిజెపి నాయకులు తెలపాలని ప్రశ్నించారు. సింగరేణిని ప్రైవేటికరణ చేయడం లేదని ప్రధాని మోడి అసత్య ప్రచారం చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 80 బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు అమ్ముతూ లక్షలాది కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. దేశంలో ఆదాని, అంబానీ రైళ్ళు తిరగబోతున్నాయని విమర్శించారు. మత కలహాలు పెట్టి మాత్రమే బిజెపి అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా హిందు దేవాలయాలు లేనట్లు బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకులు చార్మినార్ దగ్గర గుడికి వెళ్లి మత కలమాలు సృష్టిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. మత రాజకీయాలు చేసి బిజెపి ఎన్నికల్లో గెలవాలని చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడి ప్రైవేట్ సంస్థలకు కొమ్ము కాస్తు, ఎల్ఐసి వంటి సంస్థలను అమ్మాలని చూస్తుందన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల ప్యాక్టరీ ప్రారంభోత్సవం సంవత్సరం క్రితమే జరిగిందని, కేవలం రాజకీయ వేదిక కోసం బిజెపి ఈ కార్యక్రమాన్ని వాడుకుటుందన్నారు. బిజెపి పార్టీ యువతను పక్కదారి పట్టించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి చేస్తున్న అసత్య ప్రచారాలను, ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ స్థాయి నుండి నిలదీయాలని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశ:లో బిజెపి ఆరాచక పాలన కొనసాగిస్తుందని, అక్కడ దళితులపై దాడులు మతకల్లోమాలకు కేరాఫ్‌గా బిజెపి మారిందని ఆరోపించారు. జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ చీకటి ఒప్పందంతోనే హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బిజెపి గెలిచిందన్నారు. కానీ మునుగోడులో వీరి ఆటలు సాగలేదని అన్నారు. మూడోసారి అధికారంలో టిఆర్ఎస్ పార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలే టిఆర్ఎస్ సైన్యం అని అన్నారు. దేశంలో ప్రజా సంక్షేమ పాలన అందించడం కోసమే టిఆర్ఎస్, జాతీయ పార్టీ బిఆర్ఎస్ మారిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజలు తయారు చేసుకున్న ఆయుధం కెసిఆర్ అని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన తిప్పికొట్టాలని నాయకులకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు జవాబుదారులుగా ఉండాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండాలన్నారు. తెలంగాణ రాకముందు దూర ప్రాంతాలకు వలసలు ఎక్కువ ఉండేవన్నారు. రాష్ట్ర అవిర్భావం అనంతరం తెలంగాణ సస్యశ్యామలం అయిందని తెలిపారు. నీళ్ళు, కరెంటు లేక సతమతం అయిన రైతులకు నేడు కష్టాలు తీరుతాయన్నారు. హైదరాబాద్ సంపద పెరిగిందని ఇక్కడికి ఇతర దేశాల కంపెనీలు వచ్చి పెట్టుబడులు పడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి కొందరు వచ్చి ఇక్కడ రాజకీయ పార్టీ పెట్టి పబ్బం గడువుకోవాలని చూస్తున్నారని అన్నారు. కెసిఆర్ లేకపోతే తెలంగాణ అంధకారం అవుతుందన్నారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భద్రత, రక్షణ అధిష్టానం చేసుకుంటుందన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణరావు మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో ముందుదన్నారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేసే అసత్య ఆరోపణలు తిప్పికొట్టాలన్నారు. టిఆర్ఎస్ పార్టీది కాదు కుటుంబ పాలన బిజెపి పార్టీ ఆ విధానాన్ని కొనసాగిస్తుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో బిజెపిలో ఇప్పటికి రాజవంశీయులు ప్రజాప్రతినిధులుగా దాదాపు 30 మంది ఉన్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు పెద్దపీట వేశామని అన్నారు. నాయకత్వ లోపం టిఆర్ఎస్‌లో ఎక్క లేదన్నారు. పార్టీ కార్యకర్తలే టిఆర్ఎస్ బలం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం టిఆర్ఎస్ పార్టీలో విఐపిలు కార్యకర్తలే అని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి కార్యకర్తలు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. వాస్తవాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ టిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, నగర మేయర్ సునిల్‌రావు, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలకు సత్వర సేవలందించాలి

మొదటి పేజీ తరువాయి...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజలకు సత్వర సేవలు అందించేలా పోలీసులు కృషి చేయాలని రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో నూతన పోలీస్ భవనాలు నిర్మాణ పనులకు సంబంధించి శుక్రవారం రాష్ట్ర డిజిపి ఎం. మహేందర్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, జిల్లాల ఎస్పీలు, కమిషనర్‌లు, కాంట్రాక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజలకు సత్వర పోలీస్ సేవలు అందించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని హంగులతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాల సముదాయాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా ఎస్పీలకు, పోలీస్ కమీషనర్‌లకు, హౌసింగ్‌బోర్డ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు డిజిపి మహేందర్ రెడ్డి సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయాలతో పాటుగా ఎస్పీ రెసిడెన్సీ, ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం ఆమోధించిన ప్లాన్ ప్రకారం మాత్రమే నిర్మాణ పనులు జరగాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎస్పీలు, కమిషనర్లు పర్యవేక్షించాలని సూచించారు. ముందుగా అనుకున్న తేదీల ప్రకారం పోలీస్ కార్యాలయాలను ప్రారంభించే విధంగా చూడాలని అన్నారు. జిల్లాలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో పూర్తి అయిన పనులు, ఇంకా పూర్తి చేయవలసిన పనుల గురించి తీసుకుంటున్న ప్లాన్ ఆఫ్ యాక్షన్ గురించి డిసిఆర్‌బి డిఎస్‌పి,డిజిపి మహేందర్ రెడ్డికు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిసిఆర్బి డిఎస్పీ రామాంజనేయులు, ఎఓ అమర్నాథ్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్, పాల్గొన్నారు.



# ఉత్కంఠ రేపుతున్న సెస్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...




సెస్ ఎన్నికల తేది ఖరారు కావడంతో పోటీ చేయాలన్న ఆశతో ఉన్నవారు ఆయా పార్టీల నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రధానంగా టిఆర్ఎస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఒక్కో మండలంలో ముగ్గురు, నలుగురు నాయకులు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాయి. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రబాకర్ సెస్ ఎన్నికలపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయి పార్టీ నాయకుల సమావేశం తేదిని ప్రకటించి అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. అలాగే బిజెపి కూడ సెస్ ఎన్నికలకు అత్యధిక ప్రాదాన్యత ఇస్తుంది. ప్రధానంగా మంత్రి కెటిఆర్ ఉండడంతో సెస్ ఎన్నికల్లో తమ సత్తా చూపించాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం బిఎస్పీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి సెస్ ఎన్నికల్లో తాము బరిలో ఉంటున్నట్లు ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సెస్ అభివృద్ధి కోసం, రైతుల కోసం కృషి చేస్తామని తెలిపారు. కాగా ప్రధానంగా ఈ సారి సెస్ ఎన్నికల్లో డైరెక్టర్‌ల స్థానాలకు రిజర్వేషన్‌లు కల్పిస్తున్నారు. దీంతో ఏ డైరెక్టర్ స్థానాలు రిజర్వ్ అయితాయోనని పోటీ చేయాలనుకున్న నేతలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అలాగే ఈ సారి ఎన్నికల్లో ఓటర్లకు గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నారు. కొత్త సహకార చట్టం ప్రకారం రిజర్వేషన్‌లు ఉండడంతో ఈ సారి పలు స్థానాలు రిజర్వేషన్‌లు కానున్నాయి. ఓటర్ల జావితా సిద్దమైన తరువాత రిజర్వేషన్‌లు ఖరారు కానున్నాయి. జిల్లాలోని 11 డైరెక్టర్ స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. గతంలో ఉన్న సిరిసిల్ల పట్టణంతో పాటు సిరిసిల్ల రెవెన్యూ మండలం (తంగళపల్లి) గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, వేములవాడ పట్టణంతో పాటు వేములవాడ రెవెన్యూ మండలం (వేములవాడ రూరల్) చందుర్తి, కోనరావుపేట, బోయినపల్లి మండలాల డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. జిల్లాలో సెస్ పదవులకు గౌరవం, ప్రోటోకాల్ ఉండడంతో నాయకులు పోటీ చేయడానికి ఊత్సాహం చూపుతున్నారు. పార్టీల రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికి ఆయా పార్టీలు వారి ప్యానల్‌ను ప్రకటించగానే ప్రచారం మొదలుపెడుతారు. విద్యుత్ బిల్లులు బకాయిలు ఉంటే ఓట్లు వేయడానికి అనర్హులు అని ప్రకటించడంతో మొండి బకాయిలు సైతం వసూలవుతున్నాయి. మరో రెండు, మూడు రోజుల్లో ఓటరు తుది జాబితాను ప్రకటించనున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కెటిఆర్ సూచన మేరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను నియమించనున్నారు. అలాగే వేములవాడలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఓటరు జాబితాను ప్రకటించగానే జిల్లాలో ఎన్నికల రాజకీయం వేడెక్కనుంది.

## గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలు

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:**

సమాజంలో ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని అందించే గ్రంధాలయాలు భాండాగారాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా గేయ, గీతాల, పాటల పోటీల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంక పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనం పట్ల అభిరుచి పెంచడం కోసం చేపడుతున్న కార్యకలాపాలు మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థి దశలో పాఠ్యపుస్తకాలకు పరిమితమవుతున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇతర పుస్తకాలలో చదవడం ద్వారా జ్ఞానం సముపార్జించుకోవచ్చున్నారు.

# బావిలో దూకి బలవన్మరణం చెందిన వివాహిత

### భర్త, మామ వేధింపులు భరించలేకనే బావిలో మృతదేహం లభ్యంతో వీడిన అదృశ్యం కేసు 24గంటల పాటు శ్రమించి చేదించిన పోలీస్ శాఖకు ప్రశంసలు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన గూళ్ళ కృష్ణవేణి అదృశ్యం కేసును పోలీసులు 24గంటల పాటు శ్రమించి శవాన్ని వెలికి తీయడంతో కేసు చిక్కు ముడి వీడింది. దాదాపు రెండు రాత్రులతో పాటు, రోజంతా వ్యవసాయ బావి వద్ద పోలీస్ శాఖ



చేసిన ప్రయత్నాలు సఫలం చెందడం వల్లనే కేసు కొలిక్కి వచ్చిందని గ్రామస్థులు అంటున్నారు. భర్త, మామ ఇరువురి వేధింపులు భరించలేకనే తమ కూతురు బావిలో దూకి ఆత్మహత్య చేసుకొని బలవణ్మరణం చెందినదని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. పెళ్ళి సమయంలో ఇచ్చిన కట్నం కాకుండా అదనంగా మరో రెండు లక్షల రూపాయల కట్నం తీసుకురమ్మని నిత్యం వేధించేవారని, అట్టి వేధింపులు భరించలేకనే తన కూతురు కృష్ణవేణి ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. బావిలో ఉన్న శవాన్ని వెలికితీయడంలో గ్రామస్థులతో బాటు సర్పంచ్ సుద్దాల ప్రవీన్, మంకు శ్రీనివాస్‌రెడ్డిలు అందించిన సహకారం పట్ల పోలీస్ శాఖ హర్షం వ్యక్తం చేసింది. రెండు రోజుల సస్పెన్స్‌కు శుక్రవారంతో తెర పడటంతో గ్రామస్థులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు.

## దళిత ఉద్యమకారులకు దళిత బంధు కేటాయించండి

*ఓదెల, ప్రభాత వార్త:*



దళిత ఉద్యమకారులకు దళిత బంధు కేటాయించండి అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఆర్థికంగా వెనుకబడిన దళిత ఉద్యమకారులకు దళిత బంధు ఇవ్వాలని సిఎం కేసీఆర్ ను కోరారు. సిఎం కేసీఆర్ దళితులకు ప్రవేశపెట్టిన పథకంలో దళిత ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఎర్రం తిరుపతి, జిగురు రాజేందర్, పూదరి రవి, రాచర్ల రాజు, మొగిళి, లింగమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు టీ షర్ట్స్ అందజేసిన జడ్‌పిటిసి బొద్దుల

*ఎలిగేడు, ప్రభాత వార్త:*

ఎలిగేడు మండలంలో ఎలిగేడు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జడ్‌పిటిసి బొద్దుల లక్ష్మణ్ వడుకపూర్ హమాలీ సంఘం కార్మికులకు టీ షర్ట్స్ నుఅందించాలని కోరగా వెంటనే స్పందించి వంద మంది హమాలీ కార్మికులకు టీ షర్టులను అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. అడిగిన వెంటనే టీ షర్టులను అందించిన జడ్‌పిటసి బొద్దుల లక్ష్మణ్ కు హమాలీలు కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్ శుక్రవారం వారికి టీ షర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కనుకట్ల కొండయ్య, గుమ్మడి స్వామి, లచ్చయ్య, జెట్టి వెంకటేశం, జెట్టి రాజయ్య, వేల్పుల ఘట్టాలతో పాటు హమాలీలు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో జాతీయ స్థాయిలో వర్క్‌షాపు

*రామగిరి, నవంబర్18, ప్రభాతవార్త*



మండలంలోని మంథని జేఎన్ టీయూ కళాశాలలో శుక్రవారం జాతీయ స్థాయిలో వర్క్‌షాపును కళాశాల ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ ప్రారంభించారు.. వివరాలల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీటీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం అధిపతి ఆర్ దుర్గారావు అధ్యక్షతన రెండు రోజుల పాటు మ్యాచ్ ల్యాబ్‌పై జాతీయ స్థాయిలో వర్క్‌షాపును నిర్వహించడంకు ఏర్పాట్లు చేశారు. కాగా మొదటి రోజు శుక్రవారం ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈఈఈ విభాగం విద్యార్థులకే కాకుండా ఎలక్ట్రినిక్, కంప్యూటర్ సైన్స్, తదితర విద్యార్థులకు ఈ కార్యక్రమంను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మ్యాప్ రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్ని మ్యాట్లపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ప్రిన్స్‌పాల్ అన్నారు. అదే విధంగా ఈ వర్క్‌షాపులో హైదరాబాద్‌కు చెందిన క్యాప్రికాట్ టెక్నాలజీస్ ప్రైయివేట్ లిమిటేడ్ ప్రోడక్ట్ మేనేజర్ ప్రేమ్‌కుమార్ హాజరై విద్యార్థులకు తదితర స్వాఫ్ట్‌వేర్‌ల ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపర్డెంట్ రవికుమార్, కోర్డినేటర్స్ సంతోష్‌కుమార్, నవ్య, తదితర విద్యార్థులున్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో గంజాయి మొక్క ఎంపీ అరవింద్

### జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రజల కోసం ఉద్యమించిన ఉద్యమ నాయకురాలు ఆపద ఎక్కడ ఉంటే అక్కడ నేనున్నా అనే మా కవితక్కపై నిజామాబాద్ ఎంపి అరవింద్ వ్యాఖ్యలపై జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ ధర్మపురి అర్వింద్ ఫ్యామిలనే హోప్ లేస్ ఫ్యామిలీ అని విమర్శించారు. అర్వింద్ కేవలం యాక్సిడెంటల్ ఎంపి మాత్రమే అని అన్నారు. దొంగ బాండ్ పేపర్‌లు, షుగర్ ఫ్యాక్టరీలు ఏర్పాటులాంటి తప్పుడు హామీలతో పాటు, రైతుల ముసుగులో 184 మంది నామినేషన్‌తో ఓటర్లను కన్ప్యూజ్ చేసి విజయం సాధించారని అన్నారు. కెసిఆర్ కుటుంబం, కవితక్కపై మాట్లాడే నైతిక అర్హత ఎంపి అరవింద్‌కు లేదన్నారు. కాంగ్రెస్‌లో కొనసాగి పదవుల కోసం పార్టీని ముంచిన చరిత్ర అరవింద్ కుటుంబం అని అన్నారు. అరవింద్ తండ్రికి రాజ్యసభ సీటుఇస్తే టిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తి కుటుంబం అది అని



అన్నారు. బిజెపిలో కొనసాగుతూ కాంగ్రెస్తో అంటకాగుతున్న సంస్కృతి అరవింద్ కుటుంబం కుటుంబానికి ఉందన్నారు. బిజెపిలో ఉన్న అరవింద్ కాంగ్రెస్ కార్యదర్శి ఎందుకు ఫోన్ చేశారో చెప్పాలని అన్నారు. కెసిఆర్, కవితక్క, కెటిఆర్‌లు రాజకీయాల్లో గులాబీ మొక్క లాంటివాళ్లు అరవింద్ అతని కుటుంబం రాజకీయాల్లో గంజాయి మొక్క లాంటివాళ్లు. ఇప్పటికైనా ధర్మపురి అరవింద్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, రాజకీయాల్లో ఉన్నామనే స్పృహతో సంస్కారవంతమైన భాష వాడాలి లేదంటే మర్యాదదక్కదని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అర్వింద్‌ను హెచ్చరించారు.




## ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

*ప్రభాతవార్త,గంగాధర.*



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు అనారోగ్య కారణాల వల్ల ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గంగాధర ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై కథనం మేరకు గ్రామానికి చెందిన బండారి శంకరయ్య (72)తండ్రి లింగయ్య అనా రోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్ప డట్లు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు రాగ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతన్నట్లు తెలిపారు.

## మల్లాపూర్‌లో ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వ సహాయం అందజేత



*ప్రభాతవార్త,గంగాధర..*

గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలో గత వర్షాకాలంలో ఇండ్లు కూలిపోయిన బాధితులకు శుక్రవారం ప్రభుత్వ సహాయం అందించినట్లు గ్రామ సర్పంచ్ ఆకుల శంకర్ తెలిపారు. గ్రామంలో ఏనుగు రాజయ్య, కొలిపాక మల్లేశ్వరీ ఇండ్లు వర్షాలకు దెబ్బతినడంతో ప్రభుత్వం ద్వారా వచ్చిన 3వేల రెండు వందలు అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు

### ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

రైతులు పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని ఫ్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. చివరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారుల మాయ మాటలు నమ్మవద్దని, ఒకవేళ నమ్మినా ధాన్యం డబ్బులకు గ్యారెంటీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ శీలం సురేంధర్, సీఈఓ గాజెంగి వేణు, సర్పంచ్ ప్రకాష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా ఓదెల వాసి



*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రానికి చెందిన నాగపురి రవిని సోషల్ మీడియా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కో

# సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనుల కోసం మంజూరైన 33 కోట్లు మంజూరయ్యాయి. ఈమేరకు చైర్‌పర్సన్ నీరజ మాట్లాడుతూ చొప్పదండి మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ లైటింగ్ కొరకు నిధులు మంజూరు చేయించినందుకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ కు మున్సిపల్ పాలక వర్గం పట్టణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు నలుమాచు జ్యోతిరామకృష్ణ, కొత్తూరి మహేష్, కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, కో ఆప్షన్లు అజ్జు, ఖాజు, జీవన్, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ అరెల్లిచంద్రశేఖర్, వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు వెంకటరమణారెడ్డి, తెరాస పట్టణ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటి డైరెక్టర్ మచ్చ రమేష్, సీనియర్ నాయకులు బత్తిని సంపత్, మార్కెట్ కమిటిమాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్, మాజీ మండల కో ఆప్షన్ ఎండి జహీరొద్దిన్, తెరాస నాయకులు పంబాల రవితేజ, కస్తూరి శ్రీదర్ నేత, మంద రమేష్, రైతు సంఘం అద్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మల్లారెడ్డి, జాగృతి అద్యక్షులు పిట్టల సత్యం, గుర్రం రాజేందర్ రెడ్డి, అమరగొండ తిరుపతి, దూస రవి, నర్సయ్యత, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులపంపిణి

రామడుగు ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోపైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను ఆరోగ్య శ్రీ సిబ్బంది శుక్రవారం చిప్పకుర్తి గ్రామంలో పంపిణి చేశారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు భారతదేశంలో ఎక్కడైనా ఉచిత వైద్యానికి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది బి. ఆంజనేయులు గౌడ్, మాటేటి శ్రీనివాస్, మెండే దేవేందర్, చిప్పకుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా కోరుట్ల పట్టణ బీజేపీ, బీజేవైయం నాయకులు స్థానిక కొత్తబస్టాండ్ జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, బీజేపీ ముఖ్య నాయకులు సురభి నవీన్‌లు మాట్లాడుతూ ఆడబిడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్సీ కవిత ఎంపీ అరవింద్ తల్లిపై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం, ఇంట్లో సామాగ్రి, కారులను ధ్వంసం చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్‌గౌడ్, కౌన్సిలర్లు మాడవేని నరేష్, సునీతారాజశేఖర్, అలేఖ్యమురళి, నాయకులు పీసరి నర్సయ్య, రాచమడుగు శ్రీనివాస్‌రావు, ఇందూరి తిరుమలవాసు, గిన్నెల అశోక్, ఆకుల రంజిత్, రాజేందర్‌రెడ్డి, మహేష్, సాగర్, శేఖర్, విఘ్నేష్ నవీన్, సాయికుమార్, శివ, క్రాంతి, రమణ, ప్రశాంత్, సురేష్, ప్రణయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## 10శాతం డిస్కౌంట్‌పై కోళ్లు అమ్మకం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పశువైద్య కళాశాలలో డాక్టర్ల పర్యవేక్షణలో సేంద్రీయ విధానంలో శాస్త్రీయంగా పెంచిన బ్రాయిలర్ కోళ్లు 10శాంత ప్రత్యేక డిస్కౌంట్‌పై అమ్మబడునని కళాశాల అసోసియేట్ డీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోళ్ల అమ్మకం ఈ నెల 23వ తేది వరకు మాత్రమే నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అక్రమ కట్టడాల ఫిర్యాదులో వాస్తవం లేదు


రామడుగు ప్రభాతవార్త:



ఉద్దేశం పూర్వకంగానే తనపై అక్రమ కట్టడాలు చేపడుతున్నారని గ్రామానికి సంబందించిన భూములు అమ్ము కుంటు న్నారని మండల కేంద్రానికి చెందిన గంటే రాజేశం తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు తప్పుడు ఆరోపణల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని రామడుగు మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో తనకు గతంలో 38 గుంటల పాత సినిమా హాలు స్థలం ఉండేదని పరిస్థితుల నేపథ్యంలో మరొకరికి విక్రయించడం జరిగిందని అన్నారు. అట్టి భూమిపై సుమారు గుంట వరకు కబ్జాకు దిగిన గంటే రాజేశం తీరుపై తాను పోలీస్‌స్టెషన్‌లో ఫిర్యాదు చేశానని రెవెన్యూ అధికారులను సంప్రదించి భూమిపై సర్వే చేపట్టి హద్దులు కూడా నిర్ధారించినట్లు తెలిపారు. సిపిఐ నాయకుడిగా చెప్పుకుని జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పంచాయితి అధికారులకు ప్రజావాణి సిబ్బందికి డిఎల్పీఒకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తనను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. తన భూమిని తాను అమ్ముకుంటే గ్రామఖంటం, ప్రభుత్వ భూమి అంటూ అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇందుకు సంబందించిన రిజిస్ట్రేషన్ పత్రాలను సైతం క్షుణ్ణంగా విలేకరుల సమావేశంలో చూపించారు.

## ఎస్ఎన్‌టి పునరుద్ధరణకై మహా పాదయాత్ర

రాయికల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, 1955నుండి 1970వరకు అమలులోకి ఉన్న అర్ధసంచార జాతులకు ఎస్ఎన్‌టి రిజర్వేషన్ పునరుద్దరించాలనే డిమాండ్‌ల సాధనకై యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు ఈ నెల 20వ తేదిన కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మహాపాదయాత్ర చేపడుతున్నట్లు యాదవ హక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ముందుగా ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ నియామకపత్రం మేకల రాములు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు, కుర్మలు సంఘాలకు అతీతంగా అందరూ పాల్గొని యాదవ జైత్రయాత్రను విజయవంతం చేయాలని కోరారు. గొల్ల, కుర్మలు ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే, గొల్లకుర్మల్లోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకై, విదేశీ విద్యను ఆశించేందుకై యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్లో రూ.5 వేల కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బట్కం మల్లేశంయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్క భగవాన్‌యాదవ్, కార్యదర్శి గంగుల శ్రీనివాస్‌యాదవ్, రాయికల్ మండలాధ్యక్ష, కార్యదర్శులు గడ్డం మల్లారెడ్డి, కాశివేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## ఆరు నెలల వ్యవధిలోనే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో అభివృద్ధి పనులలో భాగంగా చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను అధికారులు అలసత్వం చేయకుండా ఆరునెలల వ్యవధిలోనే పూర్తి చేయాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన నివాసంలో చొప్పదండి మున్సిపల్ అధికారులతో, తహసీల్దార్, విద్యుత్‌శాఖ, అటవిశాఖ, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల సందర్బంగా ఏర్పాటు చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అభివృద్దిలో భాగంగా సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చామని, హామీ మేరకు 33 కోట్లు నిధులను మంజూరు చేసామని తెలిపారు. అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటు

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:



టిఆర్ఎస్ నాయకులు బిజేపి నాయ కులపై బౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ అన్నారు. ఈ మేరకు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ నివాసంపై టిఆర్ఎస్ నాయకులు గుండాల మాదిరిగా దాడి చేశారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకులకు అదారణ పెరుగుతుందని, నిజామాబాద్ ఎంపి ఓర్వలేక బిజేపి నాయకులపై బౌతిక దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## జామే మసీద్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జామే మసీద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా మహమ్మద్ అత్తర్, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ మసిఉద్దీన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అత్తర్ మాట్లాడుతూ ముస్లీం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలని, ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కమిటీ సభ్యులను బెండపల్లి యూత్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు.

జగిత్యాల వార్త

# తూకం వేసి రైతుల పొట్ట కొడుతున్న మిల్లర్లు

**పన్నాల తిరుపతి రెడ్డి**

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

వరిధాన్యం సజావుగా దింపుకోవాలని అధిక తూకం అరికట్టాలని కొనుగోళ్లను వేగవంతం చేయాలని బిజెపి నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో నిజామాబాద్ జగిత్యాల జాతీయ రహదారిపై సుమారు రెండు గంటలపాటు రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించగా రైతులకు బిజెపి నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా రైతులు నాయకులు మాట్లాడుతూ అధిక తూకం వేసి



రైతుల పొట్ట కొడుతున్న మిల్లర్లు కొనుగోలు సెంటర్ నిర్వాహకులుపై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ప్యాడీ క్లీనర్ల కొరత కారణంగా ధాన్యం తూర్పార పట్టకుండా చేసి అధిక తూకం వేసి రైతులను నిండా దోపిడీ చేస్తున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వమని ఆరోపించారు. మిల్లర్లు అధికారులు నాయకులు కుమ్మక్కై, క్వింటాల్లుకు రెండు నుండి ఆరు కిలోల వరకు అధిక తూకం వేసి రైతుల శ్రమను దోచు కుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకొని, లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన సెర్ప్ బ్యాంకు లింకేజి

# టార్గెట్ తగ్గించాలి

**జిల్లా సెర్ప్ జాక్ నాయకులు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఈ ఆర్థిక సంవత్సరంలో సెర్ప్ విధించిన బ్యాంక్ లింకేజీ టార్గెట్‌కి మళ్లీ అదనంగా 20% పెంచడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారని, పెంచిన టార్గెట్‌ని తగ్గించాలని జిల్లా సెర్ప్ జాక్ నాయకులు శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్ వినోద్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సెర్ప్ జాక్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెర్ప్ ద్వారా మహిళ సంఘాలకు విధించే బ్యాంకు లింకేజి పెంచు కుంటు పోవడం, మహిళ సంఘాలకు బలవంతంగా ఋణాలు ఇప్పించడం జరుగుతుందని అది కాకుండా మధ్యలో అదనంగా 20% టార్గెట్ విధించడం వల్ల మహిళ సంఘాలకు ఇబ్బందులు ఎదురవ్వడం జరుగు తుందని, అలాగే సెర్ప్ సిబ్బంది కూడా మానసికంగా వేదనకు గురికావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు జిసి రాజయ్య, యం.దాస్, డి.వివేచన, చిన్న రాజయ్య, ఏ.శ్రీనివాస్, వి.గంగాధర్, రత్నాకర్, దేవయ్య, సత్యం, హుస్సేన్, రవీంధర్, గంగాధర్, రమేష్‌నాయక్, సంతోష్, గంగారాం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకొని 5వ రోజున పాటల పోటీలు, దేశభక్తి, జానపద గేయాలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ జమున రాణి, తరంగిణి, సరోజన, చందన, అనిత్, పద్మ, విద్యారాణి, విజయలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా దుస్తులు, రక్షణా పరికరాలు వినియోగించాలి

**- నగర పాలక సంస్థ కమీషనర్ బి.సుమన్ రావు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సెప్టిక్ ట్యాంకులు, మురుగు నీటి కాలువలు శుభ్రం చేసే వారు తప్పనిసరిగా భద్రతా దుస్తువులు, రక్షణ పరికరాలు ఉపయోగించాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ బి.సుమన్ రావు సూచించారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ డ్రైనేజీ వర్కర్లు, ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రతకు సంబంధించి వివరాలు, సలహాలకు, ఫిర్యాదులకు 14420, 9392483959 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు కమీషనర్ సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సాగంటి శంకర్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాం, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*

మండలంలోని పెగడపల్లి, నందగిరి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సాధరణ మరమ్మత్తులో భాగంగా విద్యుత్ అంతరాయం కలుగునని పెగడపల్లి ఎఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పెగడపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు, నందగిరి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగునని రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన తోట గంగారాం అనే వ్యక్తి కోనాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా కుటుంబ సభ్యులను జిల్లా ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఆరే తిరుపతి, నాగి రెడ్డి గంగారెడ్డి, ఆరే రవి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఐదు వేల ఆర్థిక సహాయం

*ఎలిగేడు, ప్రభాత వార్త:*

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామానికి చెందిన మద్దవేణి మంగ భర్త ఐలీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో కరీంనగర్ బ్యాంక్ కాలనీకి చెందిన బహుజన ఏకలవ్య ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు సుబ్బులు ఈమె భర్త దాసు వర్ధంతిని పురస్కరించుకుని మృతుల కుటుంబానికి 5వేల రూపాయల చెక్కును అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షులు మానుపాటి రాజయ్య, కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాస్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్ దిష్టిబొమ్మ దగ్ధం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో తెరాస యువజన విభాగం ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపి అరవింద్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్ చౌరస్తాలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వాక్యలు చేసిన ఎంపి ధర్మపురి అరవింద్ దిష్టిబొమ్మను తెరాస నాయకులు శవ యాత్రను చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి అరవింద్ బేషరతుగా ఎమ్మెల్సీ కవితకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోగ శ్రావణ్, యువజన అధ్యక్షుడు కత్తురోజు గిరి, కౌన్సిలర్లు కోరే గంగమల్లు, అల్లే సాగర్, పంబల రాము, నాయకులు ప్రశాంత్‌రావు, ఒద్ది రాంమోహన్, జగన్ టిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు యంఏ ఆరిఫ్, భగవాన్, రవిశంకర్, కోటగిరి సుమన్, తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి నిర్మాణ పనులు పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజి నిర్మాణ పనులను పట్టణ నాయకులు, అధికారులతో పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. పనులను నాణ్యత పాటించాలని నాణ్యత లోపాలతో నిర్మిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొనబడుతాయని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో మన జగిత్యాల మండల ఉత్పత్తుల ప్రదర్శన

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే జాతీయ స్థాయి సరస్ మహిళ సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల ప్రదర్శన హైదరాబాద్‌లో నక్లేస్ జగిత్యాల జిల్లా నుండి రెండు ఉత్పత్తులు ఎంపిక కాబడినవి. ఈరెండు ఉత్పత్తులు కూడా జగిత్యాల రూరల్ మండలంలో జాబితాపూర్ గ్రామం నుండి హోంఫుడ్, లక్ష్మీపూర్ గ్రామంనుండి హోంఫుడ్, లక్ష్మీపూర్ గ్రామం నుండి కట్టె గానుగ నూనె యూనిట్లను ప్రదర్శించడం జరుగుతుంది. యూనిట్ సభ్యులు శ్యామల, శ్రీలత, లత పాల్గొనడం జరిగింది. ఈ ప్రదర్శన 15 రోజులు ఉండనుందని సెర్ప్ అధికారులు



తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్ వినోద్, అదనపు ప్రాజెక్ట్ అధికారి సుధీర్, పలువురు అధికారులు రెండు గ్రామాల యూనిట్ సభ్యులను, ఎపియం, సిసిలను, విఓఏ లను అభినందించడం జరిగింది.

మెటుపల్లి వార్త



## సింగరేణిలో గిరిజన రిజర్వేషన్ అమలు చేయాలి-బానోత్ కర్ణ

రామగిరి, నవంబర్18, ప్రభాతవార్త



తెలంగాణ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరికీ 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలని విడుదల చేసిన జీఓ ప్రకారం సింగరేణిలో కూడా అమలు చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం ఆయన మాట్లాడారు. గురువారం రాత్రి భూపాల్‌పల్లిలో గిరిజనల సమస్యలపై సమావేశం నిర్వహించామని, ఈ సమావేశంలో ఇటీవలే తెలంగాణ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించారని, అది అమలుకు జీఓను కూడా విడుదల చేయడం ఆనందనీయమని దీనికి త్వరలో ముఖ్యమంత్రిని కలిసి అభినందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అదే విదంగా ఇప్పటికీ తెలంగాణలో ఉన్న జీఓల ప్రకారం సింగరేణిలో కూడా పలు జీఓలు అమలు జరుగుతున్నవని, ఈ జీఓలో ఉన్నవిధంగా కూడా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కూడా సింగరేణి సంస్థలో అమలు చేయాలని సంస్థకు విన్నవించాలని తీర్మానించినట్లు, అదే విధంగా సింగరేణిలో ఉన్న గిరిజన ఉద్యోగులకు ఈ 10శాతం రిజర్వేషన్‌ను కల్పించి వారికి ప్రమోన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు ఏరియాల్లోని గిరిజనులు బారోత్ గోపినాథ్, కృష్ణమూర్తి, భూక్యా బలరాం, మాన్సింగ్, మోతిలాల్, బానోత్ పవన్ కళ్యాన్, వీరన్న, దేవా, తదితరులున్నారు.

## అవమానపరిచారంటూ ప్రజలతో కలిసి కార్పొరేటర్ నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆధ్వర్యంలో తన డివిజన్ పరిధి గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి దళిత కార్పొరేటర్‌రైన తనను పిలవకపోవడం పట్ల అధికారుల తీరుకు వ్యతిరేకంగా 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్ డివిజన్ ప్రజలతో కలిసి శుక్రవారం నిరసన తెలిపారు. దీన్ని అత్యంత వివక్షతో కూడి చర్యగా భావిస్తూ, పూర్తి స్థాయి చర్యల కోసం హెచ్‌ఆర్‌సి, ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని, రాబోయే మున్సిపల్ కౌన్సెల్ సమావేశంలో ఈ అంశాన్ని చర్చకు వేస్తాని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో డివిజన్ పెద్దలు ఈగ కనకయ్య, జనగామ భూమయ్య, సుధాకర్, కొండాల్, సరిత, మౌనిక, గీత, భాగ్య, సువర్ణ తదితరులున్నారు.

# పంటలపై రైతులకు అవగాహన సదస్సు

### దేశీయా పంటలను పరిశీలించిన అధికారులు

రామగిరి, నవంబర్18, ప్రభాతవార్త

ఆయిల్ పంట సాగు, దేశీయ పంటల సాగుపై, తదితర పంటల సాగుపై మండలంలోని రైతులకు జిల్లా, డివిజన్ స్థాయిలోని వ్యవసాయ అధికారులు అవగాహణను కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామంలోని నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గోన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దోమ ఆదిరెడ్డి మాట్లాడుతూ ముందుగా ఆయిల్ ఫామ్ పంట సాగుపై వివరించారు. అదే విధంగా ఈ పంటతో వచ్చే లాభాలను వివరించిన ఆయన పీఎం కిసాన్ ఈకేవైసీ అప్‌లోడ్‌కు సంబంధించిన మిగిలిన



వివరాలను తెలసుకున్నారు. అనంతరం యాసంగిలో వేయాల్సిన పంటల సాగుపై, వివిధ పంటల సాగుతో వచ్చే లాభాలను రైతులకు వివరించారు. ఈ అవగహన కార్యక్రమం అనంతరం గ్రామంలోని యాదగిరి రాయమల్లు అనే రైతు సాగు చేస్తున్న 300రకాల దేశీయ వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దేశీయ వరి రకాల విత్తన సంప దను కొన సాగించ వల్సిన అవసరం ఉన్నద న్నారు. అదే విధంగా దేశీయ రకాల్లో గల ఔషద గుణాలను అందులో కలిగిఉన్న విట మిన్స్‌ను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని ఏడిఏ మురళి, పెద్దపల్లి ఏడిఏ శ్రీనాథ్, రామగిరి మండల వ్యవసాయ అధి.కారి భూక్య మోహన్, కమాన్‌పూర్ అధికారి బండి ప్రమోద్‌కుమార్, వివిధ మండలాల వ్యవసాయ అధికారులున్నారు.

## దళిత సేవ రత్న అవార్డు గ్రహితకు మంత్రి సన్మానం

పెగడపల్లి - ప్రభాతవార్త :



బహుజన సాహిత్య అకాడమీ అధ్వర్యంలో ఈ నెల 13న ఢిల్లీలో జాతీయ దళిత సేవ రత్న ఆవార్డు పొందిన పెగడపల్లి మండలం ఐత్‌పల్లి గ్రామానికి చెందిన పొందిన సంటి పెద్దబాబు శుక్రవారం కరీంనగర్‌లో సంక్షేమ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఈశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి ఆవార్డు పొందిన పెద్దబాబును అభినంధించి, సలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజం, సర్పంచ్ కొండయ్య, ఉప సర్పంచ్ లచ్చయ్య, నాయకులు తడగొండ సాగర్, శ్రీనివాస్, నర్సయ్య, లింగయ్య, లక్ష్మీరాజం, బాబు, డేవిడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ లేబర్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పట్టణానికి చెందిన బంటుపేట కాలనీలోని సెంట్రింగ్ కార్మికుడు పొట్ట రాజేష్ కుటుంబానికి సెంట్రింగ్ లేబర్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ లేబర్ అధ్యక్షుడు పొట్ట ప్రసాద్ బాబు, నాయకులు సామిడి రాజ్‌కుమార్, నీరటి సుమన్, బెదుగం సాయన్న, పొట్ట రవీంధర్, కోల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దుర్భాషలాడిన వ్యక్తిపై ఫిర్యాదు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేది జర్నలిస్టు వృత్తి అని అలాంటి వృత్తిలో సేవలు అందించే జర్నలిస్టులపై దుర్భాసలాడటం హేయమైన చర్య అని మల్లాపూర్ మండల 143 యూనియన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జర్నలిస్టులపై దుర్భాషలాడటం సమాజానికే సిగ్గుచేటని మండిపడ్డారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిజానికి మరింత గౌరవం పెరుగుతుందని ఆశించామని దురదృష్టవశాత్తు సమాజంలోని కొన్ని దుష్టశక్తులు జర్నలిస్టులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటం సమాజానికే సిగ్గుచేటని విమర్శించారు. వివరాళ్ళోకి వెళితే మల్లాపూర్ మండలంకు చెందిన విలేకర్లను వెంపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ శంకర్ నాయక్ మండంలోని ఒక విలేకరికి ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు దుర్భాషాలాడాడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్లు ఫిర్యాదు చేశారు. ఈ మధ్య కాలంలో ఇసుక, అక్రమ కలప, భూకబ్జాలు చేసినవి పలు పత్రికలలో ప్రచురితం కావడంతో మండల విలేకర్లపై కక్ష సాధింపుకు పాల్పడుతూ పలువురు విలేకరులను చంపుతా అని బెదిరింపులకు పాల్పడాగా...మండల పాత్రికేయులు ఇస్లావత్ శంకర్‌పై మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విలేకర్లకు రక్షణకల్పిస్తూ ఇస్లావత్ శంకర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్, జాగృతి గుండాల దాడి అమానుషం

### -దాడికి ప్రతిదాడి ఖచ్చితంగా చేస్తాం
### -బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణరావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి ఇంటిపై టిఆర్ఎస్, జాగృతి గుండాలు దాడి అమానుషమాని ఇట్టి దాడిని చేయడాన్ని నిరసిస్తూ మెట్‌పల్లి బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎంపి అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్, జాగృతి గుండాలు విచక్షణ రహితంగా దాడులు చేయడం ఎమ్మెల్సీ కవిత వారిని ప్రోత్సాహించడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులకు టిఆర్ఎస్ పార్టీ పాల్పడుతుందని తక్షణమే ఎంపి



అర్వింద్ ఇంటిపై దాడి చేసిన గుండాలను ఆరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత ఉన్నత పదవిలో ఉండి లిక్కర్ మాఫియాలో పాత్రధారి అని బయటకు విషయం రావడంతో రాజకీయంగా అర్వింద్‌ని ఎదుర్కోలేక పరోక్ష దాడులకు దిగుతూ నిజాం రజాకార్ల వారసురాలుగా తెలంగాణ రాష్ట్రంలో గుండాగిరిని పెంచి పోషిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన ఎంపి అర్వింద్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు పాల్పడటం సిగ్గుచేటని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ఇలాంటి దాడులను ప్రోత్సాహిస్తే బిజెపి కార్యకర్తలు కూడా అదే రీతిలో సమాధానం చెబుతారాని ఎమ్మెల్సీ, ఎంపి, ఎమ్మెల్యేలను రాష్ట్రంలో ఎక్కడ తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు సాంబారి ప్రభాకర్, సుఖేంధర్‌గౌడ్, దొనికెల నవీన్, డాజెఎన్.వెంకట్, పూదరి అరుణ, జెఎన్.సునీత, సాయికుమార్, యాదగిరిబాబు, రాజ్‌పాల్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, విజయ్, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, రాజేంధర్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణమాచారి, శ్రీనివాస్, సత్యనారాయణ, నాగేష్, రఘు, శ్రీకాంత్, విజయ్, గౌతమ్, వినోధ్, అనిల్‌గౌడ్, రాజ్‌కుమార్, భూమేష్, శశి, జిన్నా, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

## -స్వచ్ఛ సుల్తానాబాద్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మున్సిపల్‌లోని వార్డులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ నరసింహా అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఆర్పిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షన్ 2023 మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సూచనల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పట్టణంలోని ప్రతీ వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని పారిశుధ్యంపట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతీఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. తమ గృహాలలోని తడిపొడి చెత్తను రెండు డబ్బాలలో వేరు చేసి వార్డులలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకి అందించే విధంగా ఆర్పీలు కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులకు ఒకరి చొప్పున కేటాయించిన వార్డులలోని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి ఇంటినుండి చెత్త సేకరించే విధంగా చూడాలని, బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్‌ని పరిశుభ్రంగా ఉంచి పట్టణాన్ని ఓడిఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దేంకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు పిపి ఈ కిట్స్ ధరించి విధులకు హాజరయ్యేలా చూసి వారికి ప్రతినెల హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించి మెరుగైన కార్మి కులకు ఉత్తమ కార్మి కునిగా గుర్తించి అవార్డుల ద్వారా వారిని ప్రోత్స హించాలన్నారు. పరి శుభ్రంగా ఉన్న వార్డులను బెస్ట్ వార్డు లుగా గుర్తింపుని ఇవ్వా లన్నారు. పట్టణంలో సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా తగు చర్యలు చేపట్టి ప్రజలవదరు స్వచ్ఛత పట్ల అవగాన కలిగి స్వచ్ఛ ఆప్‌ని డౌన్లోడ్ చేసుకుని సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో నిలిపే విధంగా పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అలీమ్, టౌన్ ఇంచార్జి మౌనిక, మెప్మ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :




బడీ ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సిరిసిల్ల ఎమ్మార్వో విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బాలల వారోత్సవాల్లో బాగంగా మున్సిపల్ కార్యాలయంలో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. బాలల స్నేహ పూర్వక పట్టణం మార్చేందుకు అందరు కృషి చేయాలని అన్నారు. పట్టణంలోని మహిళభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో వార్డు స్థాయి బాలల సంరక్షణ కమిటిలు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. బట్టల షాపులో మెకానికల్ షాప్‌లో మెస్‌లో దాబా రెస్టారెంట్ వంటి షాపులలో పని చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. చైల్డ్ లైన్ అధ్వర్యంలో మండల అద్వజరి బోర్డ్ కృషి చేస్తుందని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్ట రీత్య చర్యలు ఉంటాయిని అన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగితే 1098 ఫోన్ చేయాలని సూచించారు. వాల్ పోస్టర్ అవిష్క రించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్ఐ శ్రీకాంత్, సిడిపివో అలేఖ్య, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ సుచరిత, ఎంఈవో రఘుపతి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్



త్రివేణి, ఎఎస్ఐ ఉమ రాణి, శ్రీనివాస్, రేణుక, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో
# చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ

సిరిసిల్ల, ప్రభాతవార్త :



జన విజ్ఞాన వేదిక మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రతియేటా చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించడం జరుగుతుంది. కరోనా వల్ల గత రెండు సంవత్సరాలు ఆన్లైన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం నుంచి మరల చెకుముకి టాలెంట్ పరీక్షలను 8, 9, 10 తరగతి విద్యార్థులకు ప్రత్యక్షంగా పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాలను జిల్లా సైన్స్ అధికారి ఆంజనేయులు ఆవిష్కరించి మాట్లాడారు. 33 సంవత్సరాల నుండి వివిధ మూఢనమ్మకాల ద్వారా ప్రజల్లో నెలకొన్న అనిశ్చితిని జాఢ్యాన్ని తొలగించి ప్రజలను సైన్స్ పట్ల అవగాహన కలిగించి వారి జీవన నైపుణ్యాలను పెంచడంలో వారి కృషి ఎంతో ఉందని అభినందించారు. వారు నిజజీవితంలో ఒక హేతుబద్ధమైన ఆలోచనతో జీవించుటకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్థానిక కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర శివనగర్ పాఠశాలలో టెస్ట్ కండక్ట్ చేయడం జరిగింది. 90 మంది విద్యార్థులు శుక్రవారం పరీక్ష రాశారు. ఇట్టి పరీక్షలో పదవ తరగతిలో ఎ.హాస్నిక, 9వ తరగతిలో వి.లోకేశ్వర్, 8వ తరగతిలో ఎ.మౌనిక విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు వి.గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాకాల శంకర్‌గౌడ్, కె.సరిత, ఎ.శ్రీహరి పరీక్ష నిర్వహించారు.

# జీవనజ్యోతి బీమా చెక్కుల పంపిణి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



కేంద్రం ప్రభుత్వం యొక్క భీమా పథకాలను ప్రజలందరు వినియెగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం చెక్కులను యూనియన్ బ్యాంక్‌లో లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య బ్యాంకులో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ పథకాలు అమలు బాగా జరుగుతున్నాయని అన్నారు. మూడవ ట్రెంచ్ మొట్టమొదటి లోన్ యూనియన్ బ్యాంకు ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు మహిళా గ్రూప్ సంఘాలకు 20లక్షల చొప్పున చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎంటిఎన్ మల్లికార్జున, సిఐజి హెడ్ విద్యాశంకర్, టిఎంసి రాజమణి, ఆర్ఎం అనిల్‌కుమార్, ప్రేమ్‌కుమార్, పర్శురాం, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గోపు బాలరాజును పరామర్శించిన విమలక్క అమర్

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మండలం పోచెట్టిపల్లి గ్రామంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు మాతృమూర్తి ఇటీవల మరణించగా శుక్రవారం నాడు విమలక్క అమర్‌లు పరామర్శించారు. వారివెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# యారన్ సబ్సిడి వెంటనే అందించాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



యారన్ సబ్సిడి వెంటనే అందించాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముశం రమేష్ అన్నారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాలపయాపన చేస్తున్నారని అన్నారు. 2020, 2021 సంవత్సరానికి సంబంధించిన బతుకమ్మ చీరాల 10శాతం సబ్సిడి వెంటనే అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలను యజమానుల వద్ద కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న డబ్బులు విడుదల చేయకపోవడం వలన చిన్నచిన్న యజమానులు వడ్డిలు కట్టలేక తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతోందని అన్నారు. ఈ నెల 20వ తేదిన నల్గొండలో జరుగుతున్న తెలంగాణ పవర్లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో వస్త్ర పరిశ్రమ సంబందించినటువంటి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నక్క దేవాదాస్, గుండు రమేష్, మునిందర్, వీరేశం, సురేష్, మల్లేశం, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి నూతన కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



పట్టణంలోని వికాస తరంగిణి నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షుడు పూర్మని భూపతి, తునిక శ్రీనివాస్, భీమానాతిని నరహరి, నాయిని మంగా, గన్నమనేని సువర్ణ, మాదిరెడ్డి అంజనాదేవి, ఎల్లంకి శ్రీనివాస్, రాపల్లి రాజేందర్, లవంతిక, విటల్, పెద్ది శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, కనకరాజు ఉన్నారు.

# అంగన్వాడీ టీచర్స్‌కు ఎన్‌ఎచ్‌టిఎస్ శిక్షణ కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం (ఎన్‌ఎచ్‌టిఎస్) న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం, ఎస్ఎస్ఎఫ్‌పి ఆప్ ద్వారా పర్యవేక్షణతో కూడిన ప్రత్యేక ఆహారంపైన సిడిపిఓ నర్సింగారాణి అంగన్వాడీ టీచర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో వచ్చే నెల నుండి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు అందరికి ఇచ్చే సేవలు, బరువులు అన్ని కూడా ఆన్‌లైన్‌లో ప్రతిరోజు నమోదు చేయాలని, ప్రతి నెల కచ్చితమైన బరువులు తీసి నమోదు చేయ్యాలని, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి వారికి పర్యవేక్షణతో కూడిన ప్రత్యేక ఆహారం పెట్టి వారిని లోప పోషణ లేకుండా చూడాలని నర్సింగారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ మమత, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే సిఎం కేసీఆర్ లక్ష్యం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి**

**- ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి లక్ష్యంగా సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ గీతా భవన్‌లో పట్టణానికి చెందిన 72 మంది ఆడబిడ్డలకు శుక్రవారం కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.అనంతరం ఆడబిడ్డలకు స్వయంగా భోజనం వడ్డించి కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్‌పర్సన్.ఎమ్మెల్యే మాట్లాడుతూ బిడీ కార్మికులకు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 2 వేల రూపాయల పెన్షన్.మహిళల పేరుపైన రేషన్‌కార్డులు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఇస్తున్నాం.రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.జగిత్యాల పట్టణంలో నలువైపులా మార్కెట్‌లు, పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజలకు సౌలభ్యం కలిగిందని అన్నారు. జగిత్యాల పట్టణంలో బీద బడుగు బలహీనవర్గాలకు 4520 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.త్వరలోనే అర్హులకు అందజేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఉగాది నాటికి 2500 డబుల్ ఇండ్లను పారదర్శకంగా లబ్ధిదారులకు అందిజేస్తామని అన్నారు.సజావుగా ఇండ్ల నిర్మాణాలు,ఆరోగ్య లక్ష్మి పతకం ద్వారా కోడిగుడ్డు,పోషకాహారం,ప్రతి నియోజకవర్గంలో జూనియర్ కాలేజీలు,రాష్ట్రంలో 1000 కిపైగా గురుకులాలు, అన్ని కుల సంఘాల, కులవృత్తులు అభివృద్ధికి కృషి,కుల సంఘా భవనాలు ఇంకా మరెన్నో అభివృద్ధి పథకాలు ద్వారా తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దుతున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ కవిత ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.ఎంపి ధర్మపురి అరవింద్ దొంగల మూఠా కట్టి కవితను ఓడించారని తెలిపారు.రైతుల ముసుగులో వందల సంఖ్యలో నామినేషన్‌లు వేసి ప్రజలను ఆగం చేసినారని, ఇప్పుడు ముసుగు తీసి బిజెపి కండువా కప్పుకున్నారని విమర్శించారు. కవితని విమర్శించే హక్కు అరవింద్‌కు లేదని, దీనిని ప్రజలు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,పట్టణ పార్టీ మహిళ అధ్యక్షురాలు కచ్చు లత, ఎమ్మార్వో వకీల్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టిన చట్టపరంగా నేరస్థులకు శిక్షపడే విధంగా అధికారులంతా కృషిచేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పెండింగ్ కేసులు, ఫంక్షనల్ వర్టికల్స్‌పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలలో పకడ్బందీగా విచారణ చేసి నిందితులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు సూచించారు. కేసులు విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతిఒక్కరూ బాద్యతగా వ్యవహరించాలని కోరారు. జిల్లాలో చట్ట వ్యతిఏక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలపై నిఘా ఉంచాలని, గంజాయి, గుట్కా సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలను అయిన గుట్కా, పేకాట, పిడిఎస్ రైస్ వాటిపై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్టు చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. హెచ్ఆర్ఎంఎస్ వర్టికల్ అనేది పోలీసుశాఖలో ఒక భాగంగా ఉండబోతున్నందున ప్రతిఒక్క పోలీసు అధికారి, సిబ్బంది తప్పనిసరిగా హెచ్ఆర్ఎంఎస్ అప్లికేషన్స్‌పై పూర్తి అవగాహన పెంచుకోవాలని, సర్వీస్‌కు సంబంధించిన వివరాలు, గ్రీవెన్ రైజ్ చేయడం, కొన్ని రకాల ఫైల్స్ ఆన్లైన్ ట్రాన్స్‌ఫర్, ఫార్వర్డ్ చేయడం, లీవ్, సిక్ అప్లై చ ఏయడం తదితర వివరాలను ఆన్లైన్‌లోనే చూసుకోవచ్చున్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 17 మంది అధికారులకు సిబ్బందికి ప్రశంసతా పత్రాలు అందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, భన్సీలాల్, శ్రీలత, నవీన్ కుమార్, ఆర్ఐలు కుమారస్వామి, రజీనకాంత్, యాదగిరి, ఎస్ఐలు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే బిజెపిలో చేరిన ఈటల

మొదటి పేజీ తరువాయి...



హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ... ఈటల రాజేందర్‌పై సిఎం కెసిఆర్ అవినీతి ఆరోపణలు చేసి అవమానించి టిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వెళ్ళగొట్టాడని, హుజూరాబాద్ ప్రాంత ప్రజలు అక్కున చేర్చుకున్నారన్నారు. కమ్యూనిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తి ఈటల రాజేందర్ బిజెపిలో ఎందుకు చేరారని ప్రశ్నించారు. సిద్ధాంతాలను పక్కనపెట్టి బిజెపిలో ఎందుకు చేరారన్నారు. కెసిఆర్ అవినీతిని బయట పెడితే ఈటల రాజేందర్ అవినీతి కూడా బయట పడుతుందని భయపడుతున్నారని అన్నారు. ఈటల రాజేందర్ నిజంగా ఉద్యమకారుడైతే, ఎలాంటి అవినీతి చేయకపోతే తన సవాల్‌ను స్వీకరించాలని, కెసిఆర్ అవినీతిపై గళం విప్పాలని డిమాండ్ చేశారు. పెళ్ళాం పుస్తెలు అమ్మి ఎంపిగా గెలిచానని చెప్పే బండి సంజయ్‌కి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మతం పేరుతో చిచ్చు పెట్టి ఆ మంటల్లో చలికాచుకోవడమే బండి సంజయ్‌కి తెలుసని అన్నారు. ముస్లీంలను మనుషులే కాదు అన్నట్లుగా మాట్లాడుతున్నారని, మసీదులు తవ్వితే శవాలు వస్తే ముస్లీంలకు, లింగాలు వస్తే హిందువులకని మాట్లాడి మత గర్షనలకు బండి సంజయ్ ప్రేరేపిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో సిఎం కెసిఆర్ లక్షల కోట్ల అవినీతి చేశాడని, అందులో బిజెపి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలకు వాటాలు ముట్టాయని ఆరోపించారు. సిఎం కెసిఆర్ ఎనిమిందేళ్ల పాలనలో చేయని వర్గం లేదని అన్నారు. దళితబంధు అని చెప్పి టిఆర్ఎస్ అనుచరుల బంధు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 18 లక్షల దళిత కుటుంబాలు ఉంటే ఇప్పటి వరకు కేవలం 35 వేల మందికి మాత్రమే ఇచ్చాడన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికి నోటిఫికేషన్లు ఇవ్వడం లేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాలకు కేవలం 20 వేలు ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. బంగారు రాష్ట్రం అని చెప్పి అప్పుల రాష్ట్రంగా కెసిఆర్ మార్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గుడులు, బడుల కన్నా బార్ షాపులు ఎక్కువగా ఉన్నాయని బంగారు తెలంగాణను బార్ల తెలంగాణగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని తెలిపారు. జమ్మికుంటలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాడని తెలిపారు. జమ్మికుంట, కమలాపూర్‌లో మార్కెట్ యార్డులు, కమలాపూర్‌లో ఫిల్టర్ బెడ్ కట్టించి తాగునీటి సమస్యలు తీర్చారని అన్నారు.

## రోడ్డు ఇరువైపుల మొక్కలు నాటాలి

**- అదనపు కలెక్టర్ మంద మకరంద్**



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ గ్రామంలో పర్యటించారు.శుక్రవారం చల్‌గల్ గ్రామ నిజామాబాద్ ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్న మల్టీలేయర్ ఏవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా కూడా మొక్కలేని గుంత ఉండకూడదని వెనువెంటనే మొక్కలు రీప్లేస్ చేసి,మొక్కలు ఎండిపోకుండా నీరుపోసి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రోడ్లకు ఇరువైపులా ఎక్కడ కూడా చెత్తాచెదారం వేయకూడదని ఎవరైనా బయటి గ్రామాల వ్యక్తులు తీసుకువచ్చి చెత్తాచెదారం వేసినట్లయితే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి, మండల పంచాయితీ అధికారి రవిబాబు, ఎపిఓ లక్ష్మణ్,ఈసి మనోజ్, టిఎలు స్వర్ణ, వెంకటేష్, సర్పంచ్ పాల్గొన్నారు.

## కష్టపడి ఉద్యోగాలు సాధించండి

**- అండగా మేముంటాం.. ఎస్పీ రాహుల్ హెగ్దే**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ముస్తాబాద్ మండల కేంద్రంలో కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ పేరుతో ఎంపీపీ శరత్‌రావు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లో ఎస్పీ రాహుల్ హెగ్దే ఆదేశాల మేరకు యువతకు ఈవెంట్స్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణనిస్తున్నారు. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన సుమారు యాభై మంది నిరుపేద నిరుద్యోగ యువతీ యువకులకు ఎస్పీ రాహుల్ హశ్రీగ్దే స్వంత ఖర్చులతో టీషర్ట్స్‌లు, షాట్‌లు, ఆప్రాన్‌లు అందించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులతో ఎస్పీ మాట్లాడుతూ కష్టపడి ఇష్టంగా చదివితే ఉద్యోగం సాధించడం సులభమేనని, అలాగని అందరికి ఉద్యోగం రావాలని ఏమీ లేదని, ఉద్యోగం రానంత మాత్రాన కృంగిపోవద్దని ప్రయత్నించడంలో ఎలాంటి లోపం లేకుండా కృషిచేస్తే తప్పకుండా ఫలితం ఉంటుందని, మీ ఉద్యోగ అవకాశాల కోసం మీరు చేసే ప్రయత్నంలో ఎలాంటి సహాయం కావాలన్నా మా పోలీసు వారి సహకారం ఎప్పుడూ ఉంటుందని, అనడంతో విద్యార్థులు ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు ధన్యవాదాలు తెలపడం కాదు మీరు ఉద్యోగం సాధించినప్పుడే మాకు గర్వంగా, సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ మండలలో మీకు కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ పేరుతో సెంటర్‌ను నిర్వహించడం మీ అదృష్టంగా భావించి ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు స్టేషన్ సిబ్బంది, శిక్షన పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

మొదటి పేజీ తరువాయి...

నాబార్డు వారి మైక్రో ఫ్రైజెస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 30 రోజుల పాటు ఉచిత కుట్టు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన వివిధ మహిళా సంఘాల సభ్యులు అభ్యర్థన మేరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా సూమారు 2 లక్షల రూపాయల విలువ గల కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలు తాము నేర్చుకున్న కుట్టు శిక్షణ తరగతులు అనంతరం ప్రస్తుత కాలానికి, డిమాండ్‌కు అనుగుణంగా వివిధ రకాల డిజైన్లతో తమకంటూ సొంత మార్కెట్, డిమాండ్ సృష్టిచుకొని వ్యాపారాన్ని విస్తరింపచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా తమ కాళ్లమీద తాము నిలబడుతూ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తూనే మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీకి ముందుకు వచ్చిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని ఆయన అభినందించారు. యూనియన్ బాన్యక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా అనేక రకాల రుణ సదుపాయాలను అందిస్తున్నామని, వాటిని అందిపుచ్చుకుని ఆర్థిక వృద్ధిలోకి రావాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి పొంది నిలదొక్కుకోవడానికి మరిన్ని రకాల రుణ సదుపాయాలను కల్పించే దిశగా చర్యలు తీసుకొనే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అలాగే లక్ష్మీపూర్ గ్రామంలో ఉచిత కుట్టు మిషన్లు పొందిన మహిళలు అనతికాలంలోనే ఇప్పటి వరకు ఉన్న ఆర్థిక స్థితి నుంచి ఉన్నతమైన ఆర్థిక స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజిఎం వంశీకృష్ణ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, డీఆర్డీఏ అడిషనల్ పిడి సుధీర్‌కుమార్, తహశీల్దార్ నవీన్,ఎంపిడివో రాజేశ్వరి, మహాత్మగాంధీ ఫెలో నవ్య, సర్పంచి చెరుకు జాన్, ఎంపిటిసి సునీత, ఉప సర్పంచ్ రఘురెడ్డి, ఎపిఎం గంగాధర్, సిసి గంగారాం, విఓఎ, సిఏలతో పాటు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వర్తించాలి

**- అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని 7,10,12,20వార్డులలో పారిశుద్ధ్య పనులను అడిషనల్ కలెక్టర్ ఉదయం 5గం.లకు పర్యవేక్షించారు. అలాగే డంపింగ్ యార్డు, డిఆర్‌సి సెంటర్‌ను, టీచర్స్ కాలనీలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని, ఖాదీ గ్రౌండ్‌లో నిర్మిస్తున్న మార్కెట్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావుల శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఆటో డ్రైవర్లు వార్డులలో ప్రజల నుండి తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ఖాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వలన ప్లాట్ యాజమానికి నోటీసులు ఇచ్చి యాజమాని ద్వారా పిచ్చి మొక్కలను తొలగింపజేయాలని కోరారు. డిఆర్‌సిసి ద్వారా రెవెన్యూ పెంచాలని ఆదేశించారు. ఖాదీ ప్రాంగణంలో నిర్మిస్తున్న మార్కెట్ పనులు తొందరగా అయ్యేటట్లు చూడాలని ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డులో మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి కమీషనర్ రాజ్‌కుమార్, కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్వో ఉమా, ఏఈ అరుణ్‌కుమార్, టిఓ నరేష్, ఇంచారి జ సానిటరి ఇన్స్‌పెక్టర్ అజయ్‌కుమార్, ఎన్వరాల్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, ధర్మేందర్, మహేష్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# యధాతథంగా బెల్లు దుకాణాలు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలో బెల్ట్(మద్యం) దుకాణాల్లో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో రెండు నుంచి మూడు వరకు మద్యం దుకాణాలున్నాయి. గత నెలలో మండలంలోని నాలుగు గ్రామాల్లో గల బెల్ట్ దుకాణం నిర్వహకులను ఎక్సైజ్ శాఖ అధికారులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా తిరిగి అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ బైండోవర్ అయిన బెల్ట్ దుకాణాలు యదావిధిగా అమ్మకాలు జరపడమే ఇందుకు నిదర్శనం. అలాగే నాలుగు గ్రామాల్లో మాత్రమే బెల్ట్ దుకాణదారులను బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారు అనే విమర్శలు సైతం మండలంలో వినిపిస్తున్నాయి. మండలంలో 30కి పైగా బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తుండగా కొంత మందిని మాత్రమే బైండోవర్ చేసి మిగిలిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటనేది బహిరంగ రహస్యం. సంబంధితాశాఖ అధికారులు బెల్టు దుకాణాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు మామూలుగా తీసుకుంటున్నారానే వాదనలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. నాటుసారా తయారీదారులపై దాడులు నిర్వహిస్తూ బెల్టు దుకాణం నిర్వహకులను వదిలివేయడం వెనుక అంతర్యం ఏమిటనేది ఆ శాఖ అధికారులకే ఎరుక. చట్ట వ్యతిరేకంగా గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో దుకాణాలు అనాధికారికంగా దక్కించుకుని తమ ఇష్టానుసారంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సామాన్య, మధ్య తరగతి ప్రజల జేబులకు చిల్లులు పడగొడుతున్నారు. ఇకనైనా సంబంధితా ఉన్నతాధికారులు స్పందించి ప్రజాధనాన్ని దోచుకుంటున్న బెల్ట్ దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అసలే ఆదివారం.. పిల్లలపై గాంభీర్యం

**- ఆపై అనధికారికంగా పచ్చని చెట్ల నరికివేత**

**- ప్రధానోపాధ్యాయుని పేక్షక పాత్ర.?**



**పెద్దపల్లి(రామగిరి), నవంబర్18, ప్రభాతవార్త** నేటి పిల్లల భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంకు నిరంతరంగా వారంలో ఆరు రోజులు ఇష్టంతో బోధిస్తారు ఉపాధ్యాయులు. అయితే వారు ఆరు రోజులుగా చేసే శ్రమకు దొరికే ఒక్క రోజు ఆదివారం, (అక్టోబర్ 23 ఆదివారం) వారి అలసట తీర్చుకోవడం ఉపయోగపడుతుంది అంత్యత కీలకంగా. అయితే ఈ 23న, ఆదివారం కూడా రామగిరి మండలంలోని చందనాపూర్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు వచ్చాడు. అంటే నేటి పిల్లల భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంకు ఎంత కృషి పడుతున్నాడో.? కాదా. ఆయనకు భావితరాల బంగారు భవిష్యత్తుకు ఎంత కృషి చేస్తున్నాడో.? అనిపిస్తుంది కాదా ఆయన చేసే కృషి అంత ఇంత కాదు బాబోయ్ ఒక్కసారి అదేది ఓసారి చూద్దాం. వివరాల్లోకి వెళ్ళితే తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల అది ఈ పాఠశాల్లో ఒకానొక్క రోజు (అక్టోబర్ 23) అసలే అదివారం ఆపై పూలతోటలో మొగ్గలాంటి (వివిధ తరగతుల) పిల్లలు పాఠశాల పరిసరాల్లో ఆనందంగా అడుకుంటున్నారట పిల్లలు ఆదివారం. అయితే అప్పుడే పాఠశాలలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు ఆవరణలో ఉన్న పలు పచ్చని (వేప) చెట్లు విద్యార్థులకు నిత్యం నీడనివ్వడంతోపాటు స్వచ్ఛమైన వాతావరణంను ఇవ్వడంలో దోహదపడుతున్న వేప, తదితర చెట్లను కూలీలతో ఎందుకూ (పాఠశాల ప్రధానోపాధ్యాయుడు) సార్ నరికివేస్తున్నారూ.... అని అభం శుభం ఎరుగని అమాయకత్వం, అసూయ ఈర్ష్యా ద్వేషం ఎరుగని మనస్సు, కల్లాకపటం తెలియని వయస్సు పిల్లలు అడగడంతో గాంవస్తున్న ఆరోపణలపై గాంభీర్యంతో అరవడంతో బిక్కుబిక్కుమంటూ పిల్లలందరూ ఆటను మధ్యలోనే వదిలేసి ఇంటివైపు పరుగులు పెట్టారని, అంతే కాకుండా ఒకరిద్దరు పిల్లలు గోడ చాటుగా వచ్చి వారి ఆటవస్తువులు తీసుకుంటున్నా క్రమంలో రెండు ట్రాక్టర్లో సుమారుగా నరికివేసిన 7కుపైగా పచ్చని చెట్లను లోడ్‌చేసి ప్రధానోపాధ్యాయుని ముందే తరలించారని తెలుస్తోంది. అయితే దీనిపై ఏం తెలియనట్టుగా ఈ ప్రధానోపాధ్యాయుడు నడుచుకోవడంతో పాటు మరుసటి రోజు యధావిధిగా పాఠశాలకు వచ్చిన కూడా ప్రధానోపాధ్యాయుడు చెట్ల నికివేతపై మాట్లాడటం కానీ సంబంధిత అధికారులకు ఫిర్యాదు ఇవ్వకపోవడంతో పిల్లల గుసగుసలు కాస్తా బయటకి పొక్కడంతో "వార్త దిన పత్రిక"లో పలు కథనాలు రావడంతో స్పందించిన రామగిరి ఎంఈఓ సంపత్ రావు విచారించారు. అయితే ఈ విచారణలో ఆదివారం నరికివేత సమయంలో అక్కడే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉన్నడని వస్తున్న అనుమానాలు, సంబంధిత అటవిశాఖ అధికారుల అనుమతులు తదితర విషయాలు విచారణలో బయటకి రాకపోవడంతో పాటు విచారణపై జవాబులు లేని ఏన్నో ప్రశ్నలు పలువురు పర్యావరణ ప్రేమికుల నుంచి వ్యక్తమైనవి. ఈ క్రమంలో మరో కథనంలో డిఈఓతో పాటు అటవిశాఖ అధికారిని వివరణలతో ప్రచురించడంతో రంగంలోకి దిగిన అటవిశాఖ అధికారుల చెట్ల నరికివేత విచారణలు చేస్తున్న క్రమంలో అటవిశాఖ చట్టం ద్వారా గ్రామా పంచాయితీకి ఉన్న చిన్న లూప్‌తో స్పందించారు (అప్పటికే 10రోజుల అనంతరం) గ్రామా కార్యదర్శి. అయితే దగ్గరుండి నరికివేయించిన పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోకుండా కేవలం నరికివేసిన కూలీపై తూతూ మంత్రంగా జరిమాను రూ.3వేలు విధించడం కోసమేరుపు.

**ప్రధానోపాధ్యాయుని పేక్షక పాత్ర.?**

అసలే ఆదివారం ఆ రోజు ఎందుకు వచ్చాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు.? వచ్చాడు సరే తన ముందు నరికివేస్తున్న కానీ ఎందుకు స్పందించలేదు.? సరి ఆదివారం ప్రధానోపాధ్యాయుడు రాలేదు అనుకుందాం, మరి తెల్లవారు సోమవారం పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు సంబంధిత అటవిశాఖతో అధికారులతో పాటు, ఎంఈఓ, డిఈఓలకు ఎందుకు ఫిర్యాధు చేయలేదు.? పచ్చని చెట్ల నరికివేతపై ఎంఈఓ విచారించిన ఎంఈఓ విచారణలో ఎవన్నీ బయటపడలేదా.? అంటే విచారణా ఏవిధంగా నిర్వహించారూ.. పాఠశాల్లో ఉపాధ్యాయులతో కలిసి టీ తాగి వారు చెప్పిన డైనింగ్ హాల్ నిర్మాణం అని తెల్లని పేపర్లను నల్లగా చేసి రిపోర్టు చేయడం వెనుక అంతర్యమేంటి.? ఇప్పటికై విద్యార్థులకు నిత్యం నీడానిచ్చే పచ్చని చెట్లను, అదే విధంగా వచ్చే భావితారాలకు బంగారు భవిష్యత్తుకు స్వచ్ఛమైన వాతావరణంను అందించే పచ్చని చెట్ల నరికివేత సమయంలో అక్కడే ఉండి, ప్రేక్షక పాత్ర వహించాడని ప్రధానోపాధ్యాయునిపై వస్తున్న ఆరోపణలపై ప్రత్యేక కమీటితో విచారించి ఎలాంటి చర్యలను జిల్లా అధికారులు తీసుకుంటారో, వేచి చూడటంతో పాటు మరో కథనంలో పూర్తి స్థాయిలో పేక్షక పాత్రను.? బయటకు తీసుకద్దాం.!

# ట్రాన్స్ జెండర్స్ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో నివసించే ట్రాన్స్ జెండర్స్ రాష్ట్రీయ గుర్తింపు పత్రం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు కార్డు కోసం ఆసక్తి, అర్హత గల ట్రాన్స్ జెండర్స్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9985699702కు సంప్రదించాలని ఆయన సూచించారు.

# సింగరేణి ప్రజా సంబంధాలు మరింత పరిపుష్టం చేయాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ప్రజా సంబంధాలు మరింత పరిపుష్టం చేయాలని అన్ని ఏరియాల కమ్యూనికేషన్ సెల్స్ సమీక్షలో జిఎం కో ఆర్డినేషన్ స ఎం.సురేష్, జిఎం మార్కెటింగ్ కె.సూర్యనారాయణలు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగినఅ న్ని ఏరియాల కమ్యూనికేషన్స్ సెల్స్ సమీక్షలో వారు పాల్గొని కార్యకలాపాలను సమీక్షించారు. సింగరేణి భవన్ నుంచి దేశ వ్యాప్త బొగ్గు పరిశ్రమలో పోల్చితే సింగరేణిలో మంచి పని తీరుతోపాటు అద్భుతమైన ప్రజా సంబంధాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, వీటిని మరింత పరిపుష్టం చేసేందుకు యాజమాన్యం అన్ని సౌకర్యాలు కమ్యూనికేషన్ సెల్స్‌కు కల్పిస్తోందని, ప్రజా సంబంధాల శాఖ మరింత మెరుగైన పని తీరుతో కంపెనీకి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. ప్రతి ఏరియాలోని కమ్యూనికేషన్ సెల్స్ స్థానిక పాత్రికేయులతో సమన్వయంగా పని చేస్తూ స్ఫూర్తిదాయక వార్తాంశాలను వెలుగులోకి తీసుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల కమ్యూనికేషన్ సెల్స్ వారికి అత్యాధునిక కెమరాలను అందజేశారు. కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ల పని తీరు మెరుగు పరుచుకోవడానికి రూపొందించిన సమాచార వారధి హ్యాండ్ బుక్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ పీవో శ్రీకాంత్, అడ్వైజర్ పిఆర్‌అండ్‌సిసి గణాశంకర్ పూజారి, ఆర్జీ రీజియన్ కమ్యూనికేషన్ సెల్ అధికారులు బంగారు సారంగపాణి, మండల శ్రీనివాస్, కో ఆర్డినేటర్స్ లక్ష్మణ్, దేవారెడ్డి, రవి కుమార్ పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, ఎన్నిక ఎప్పుడు వచ్చిన సరే తెలంగాణలో, రామగుండంలో తెరాసాదే గెలుపని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రామగుండం నియోజక వర్గ తెరాసా ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చింది తెరాసా అని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయని అన్నారు. తెరాసా పార్టీ అంటేనే తెలంగాణలో తిరుగులేని రాజకీయ శక్తిగా మారిందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో 60వేల మంది గులాబీ సైనికులున్నారని, ఇక్కడ మళ్లీ తెరాసా గెలుపు నల్లేరుపై నడకేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు దుర్గం విజయ, అనసూర్య రాంరెడ్డి, జడ్పిటిసిలు ఆముల నారాయణ, కార్పొరేటర్లు సాగంటి శకర్, శంకర్ నాయక్, రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, ఇంజపురి పులేందర్, కన్నూరి సతీష్ కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, కవిత సరోజిని, బాదె అంజలి దేవి, బాలరాజ్‌కుమార్, మేకల సదానందం, కొమ్ము వేణుగోపాల్, ఐత శివకుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులున్నారు.

## యువత ఓపెన్ జిమ్‌ను వినియోగించుకోవాలి

**- రూ.10 లక్షల నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు**

**- ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, నేతలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో జడ్పీ నిధులు ఐదు లక్షలు, గ్రామపంచాయతీ నిధులు ఐదు లక్షల రూపాయలతో ఫ్రెండ్స్ క్లబ్ ముందు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడగల మానసరాజు, జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డిల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ జిమ్ నిర్మాణానికి సహకరించిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు, యువత ఓపెన్ జిమ్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఓపెన్ జిమ్ వినియోగం వల్ల ప్రతిఒక్కరూ శారీరకంగా, మానసికంగా ధృఢంగా తయారవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, వార్డు మెంబర్లు రెడ్డి పర్శరాములు, అంకారపు లక్ష్మి, క్యారం జగత్, కందుకూరి రామగౌడ్, నాయకులు బండి జగన్, నూలుగొండ శ్రీనివాస్, కొత్త సంతోష్, ఆత్మకూరి చంటి యాదవ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, సిద్ధన్న, సంజీవ్, మల్లికార్జున్, అరవింద్, అనిల్‌గౌడ్, అబుకర్, హమీద్, మోర నిర్మల, కోడం సంధ్యారాణి, రోజా, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**- హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ, ఫైనాన్స్ కళాశాలలో నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందేలా ఉపన్యసించారు. సైన్స్ యొక్క అభివృద్ధి గురించి తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో ప్రావీణ్యం పొందేలా గ్రంథాలయాలు ఉపయోగపడతాయని వివరించారు. అనంతరం వారోత్సవాలను పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన, వార్డు హంటింగ్, న్యూస్ పేపర్ రీడింగ్, బుక్ టైటిల్, డ్రాయింగ్, ఉపన్యాస, కవితలు తదితర పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వి.రజిత, ప్రిన్సిపాల్ కె.రజిని, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కాసులు కురిపిస్తున్న కంగన్ వాటర్ వ్యాపారం

**- గ్రామాల్లో అప్పులు చేసి యంత్రాలను కొనుగోలు చేస్తున్న నిరుద్యోగులు**

**- చైన్ సిస్టం విస్తరణతో ఖాతాలోకి డబ్బులు**

*చందుర్తి, ప్రభాతవార్త :*

దీర్ఘకాలిక వ్యాధులను కంగన్ వాటర్ నయం చేస్తుందని క్యాన్సర్ మొదలుకొని చర్మ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులన్నీ నయమవుతున్నాయని కంగన్ వాటర్ వ్యాపారం చేసేవారు గ్రామాల్లోని అవగాహన కల్పిస్తున్నారు. ఈ వ్యాపారం చేసేవారు చైన్ సిస్టం ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ కంగన్ వాటర్‌లో రెండు రకాల యంత్రాలున్నాయి. రెండు లక్షల 18 వేల విలువ గల యంత్రం ఒకటి ఈ యంత్రం నిమిషానికి రెండు లీటర్ల నీటిని అందిస్తుంది. రెండు లక్షల 78 వేల విలువ గల మరొక యంత్రం ఉంది. ఈ యంత్రం నిమిషానికి మూడు లీటర్ల నీటిని శుద్ధి చేసి ఇస్తుంది. ఈ యంత్రం ద్వారా నీళ్లు సేవిస్తే తక్కువ రోజుల్లో వ్యాధులు నయం చేస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. ఒక్కరు కంగన్ మిషన్ కొనుగోలు చేస్తే చైన్ సిస్టం ద్వారా 8 మందికి ఖాతాల్లోకి డబ్బులు జమవుతున్నట్లు తెలుస్తుంది. యంత్రం కొనుగోలు చేసిన డబ్బుల్లో సగం డబ్బులు చైన్ సిస్టం ద్వారా ఖాతాల్లోకి జమ కావడం జరుగుతుంది. ప్రస్తుతం కంగన్ వాటర్ వ్యాపారం వేగంగా జరుగుతుండడంతో పాటు పెద్ద మొత్తంలో డబ్బులు రావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఎల్ఐసీ ఏజెంట్లు, ప్రైవేటు ఉద్యోగులు ఈ వ్యాపారం వైపు మొగ్గు చూపుతున్నారు. కంగన్ వాటర్ యంత్రాలు కొనుగోలు చేయాలంటూ వ్యాపారం చేసేవారు ఉదయమే బంధువులు, స్నేహితులతో పాటు గ్రామాల్లో పర్యటిస్తూ కంగన్ వాటర్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ఆదాయంతో పాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని డిస్ట్రిబ్యూటర్లు నచ్చజెబుతున్నారు. ఉపాధిలేనివారు అప్పుచేసి ఆదాయం కోసం కంగన్ వాటర్ వ్యాపారం చేస్తున్నారు. మీరు కంగన్ మిషన్ తీసుకోండి... మీ ఆదాయం బాధ్యత మాది అంటూ డిస్ట్రిబ్యూటర్లు భరోసా కల్పిస్తున్నారురు. ఏది ఏమైనా గ్రామాల్లో కంగన్ వాటర్ యంత్రాల వ్యాపారం జోరుగా సాగుతుంది.






## కొలువుదీరిన వేములవాడ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

**- అధ్యక్షులుగా మిర్యాల ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా వెల్మ బాల్‌రెడ్డి**

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. అధ్యక్షులుగా మిర్యాల ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా వెల్మ బాల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పాలకవర్గం రైతులకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. ఎల్లంపల్లి ద్వారా 55 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందని, రానున్న రోజుల్లో కలికోట సూరమ్మ చెరువు ద్వారా 45 వేల ఎకరాలు, మల్కాపేట రిజర్వాయర్, నిమ్మపల్లి ప్రాజెక్టు స్థిరీకరణ ద్వారా కోనరావుపేట మండలంలో మరో 20 వేల ఎకరాలు సాగులోకి రానున్నదని నియోజకవర్గం మొత్తంగా ఒక లక్షా ఇరవై వేల ఎకరాలు సాగు ద్వారా తెలంగాణలోనే అగ్రభాగంలో ఉంటామన్నారు. తెలంగాణ వస్తే ఏమి వచ్చింది అంటే నాడు ప్యాక్స్ సెంటర్ల ద్వారా 3 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు అదే ప్యాక్స్ సెంటర్ల ద్వారా 3 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తున్నారంటే వ్యవసాయం ఎంతగా అభివృద్ధి చెందిందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ డెయిరీ సహకార సంఘం ఎన్నో అద్భుతమైన ఫలితాలను సాధించిందని అని 5 వేల లీటర్లతో ప్రారంభమైన డెయిరీ నేడు రోజుకు 2 లక్షల లీటర్ల పాల ఉత్పత్తులను సరఫరా చేస్తుందంటే అది సహకార సంఘాల ద్వారానే సాధ్యమైందన్నారు. మార్కెట్‌లో ఎదురయ్యే సవాళ్లకు సహకార సంఘాలు ధీటుగా ఉంటాయని, వినియోగదారులకు న్యాయం, లాభం చేసేది సహకార సంఘాలు మాత్రమేనని రానున్న రోజుల్లో సెస్ పాలకవర్గానికి ఎన్నికలు జరగనున్నాయని సుమారు మూడు లక్షల సభ్యులు కలిగి వున్న ఈ సెస్‌కు మంచి పాలకవర్గాన్ని ఎన్నుకుందామని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గంతో పాటు జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు జడ్పీటీసిలు, ఎంపిపిలు, ప్యాక్స్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## దర్గాకు తరలిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని కస్బే కట్కూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్



యూనియన్ సభ్యులు శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని గొల్లపల్లిలో ఉన్న సత్తె పీరిల దర్గాకు తరలివెళ్లారు. ఈ మేరకు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు బొమ్మవరం సాయికృష్ణ, మోతుకూరి సాయిగౌడ్, బొడ్డు అనిల్ ఉన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన జడ్పీటిసి పూర్మాని మంజుల

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని మండెపల్లి, వేణుగోపాల్‌పూర్ గ్రామాలలో జడ్పీ నిధులు మూడు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన హైమాస్



లైట్లను జడ్పీటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శివజ్యోతి, కాయితి బాలయ్య, వేణుగోపాలరావు, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, నాయకులు నక్క రవి, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్, కిశోర్, రాజు, కిషన్‌గౌడ్, రోజా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిని సత్కరించిన ఉపసర్పంచ్ తిరుపతి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి తంగళపల్లిలో తన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతికి తోట ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పర్శరాములు, నూలుగొండ శ్రీనివాస్, సంజీవ్, అబుకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

-- తెలంగాణ రాకపూర్వం రాష్ట్రమెట్లుండే... ఇప్పుడేలా ఉందో గుర్తించాలి

-- కొత్త జిల్లాలకు మెడికల్ కళాశాలలు, 500 పడకల ఆసుపత్రులు

-- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

-- అదనపు నిధులతో కరెంటు, రోడ్డు మొదలగు పనులు

-- సొంత స్థలం ఉన్న వారికే ఇంటి నిర్మాణానికి త్వరలో డబ్బులు ఇస్తామని హామీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, తెలంగాణ రాక పూర్వం రాష్ట్రం ఎలా ఉండేది... ఇప్పుడేలా ఉందని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి తెలంగాణ వస్తే కరెంటు ఉండదని, కరెంటు తీగలు బట్టలు ఆరబోసుకోవడానికి పనికి వస్తాయని అన్నారని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కనురెప్పపాటు కూడా కరెంటు పోవడం లేదన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 44 వేల చెరువులు, కుంటలకు మరమ్మత్తులు చేపట్టడంతో వర్షపునీరు భూమిలో ఇంకుతోందన్నారు. గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు, కృష్ణపై పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో భూగర్భ జలాలు పెరిగిపోయాయి అన్నారు. మూడు సంవత్సరాలు కరువు వచ్చిన రైతులకు ఢోకా లేదన్నారు. 630 టిఎంసిల నీళ్ళు భూగర్భంలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలపై కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామన్నారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల 500 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో 250 గురుకుల పాఠశాలలు ఉండగా, తెలంగాణ వచ్చిన తర్వాత 1000 ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 1.25 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. జిల్లాలో 6694 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 5వేల ఇళ్ళకు టెండర్లు పూర్తయినవని, 3వేల ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలోఉన్నాయన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సిసి రోడ్లు, కరెంటు అదనంగా నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో 890 రెండు పడకల గదుల ఇళ్ళను మంజూరు చేసుకోగా తిమ్మాపూర్ 50 జీ ప్లస్ టు ఇళ్ళను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు రూ. 314. 50 లక్షలతో పాటుగా రోడ్డు, కరెంటు మొదలగు ఇతరత్రా పనుల కొరకు అదనంగా రూ. 297.54 లక్షలతో పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం కేసీఆర్ తెలంగాణ ఆవిర్భావానికి ముందే ప్రతి పేద వాడి కలైనా ఇళ్ళను అందించాలనే సంకల్పంతో ఉండేవారని తెలిపారు. ప్రస్తుతం 50 మందికి ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని భవిష్యత్తులో మరో 100 మందికి ఇళ్ళను అందించేలా ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 50 మందికి ఇళ్ళను మంజూరు చేయడంతో పాటు అదనంగా నిధులను సమకూర్చుకుని రోడ్డు వెడల్పు, విద్యుత్ మొదలగు పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ భూమిలో కాకుండా ఇంటి నిర్మాణం కొరకు స్థలం ఉన్నవారికే డబ్బులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్ళను ఒకదానిపై ఒకటి అందమైన బతుకమ్మలా నిర్మాణాలను చేపట్టుకుని పండుగ వాతావరణంలో ఇళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ... దేశంలో బలహీన వర్గాల సొంతింటి కళను నిజం చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని






అన్నారు. ఈ కార్యక్రమంలో చివరిగా ఇళ్ళను పొందిన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద కుమార్, తహశీల్దార్ కనకయ్య, ఎంపిడివో రవీందర్ రెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ నీలిమ, ఎంపిపి కేతిరెడ్డి వనతి, ఎంపిటిసి వేల్పుల మమత, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

-- సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

.... ప్రజా సేవ కోసం వచ్చాను...!!!

-- నన్ను ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని, అత్యంత ధనవంతుడినైన నేను రాజకీయాల్లోకి సంపాదన




కోసం రాలేదని, ప్రజా సేవ కోసం వచ్చానని, నన్ను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిపించాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం వీణవంక మండలంలో 28 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన పంచాయితీ భవనాన్ని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు అమలు చేసి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతు సంక్షేమం కోసం 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు, రైతులకు పంట పెట్టుబడి ఏ విధంగానైనా రైతు మరణిస్తే రైతు భీమా లాంటి పథకాలను అమలు చేసిందన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో మన పథకాలు అమలులో ఉన్నాయో బిజెపి నేతలను నిలదీయాలని అన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు కోరిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరుతో పాటు కుల భవన నిర్మాణాలకు కృషి చేయడంతో పాటు గ్రామ బొడ్రాయి నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దీనికి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర విద్యార్థి నేత ఆవాల హరి బాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, పిఆర్ ఏఈ రాంబాబు, కాంట్రాక్టర్ మంజుల తిరుపతి, కార్యదర్శి శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ ఆవాల అరుంధతి, ఎంపిటిసి నల్ల మమత తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ రాజ్‌కుమార్‌తో వార్డు సభ్యులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దేశ భక్తి ముసుగులో దేశ సంపదను అమ్ముతున్న బిజెపి

-- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ప్రజల్ని మభ్యపెడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు అప్పన్నంగా పప్పు బెల్లాళ్ళ... కారు చౌకగా కట్టబెడుతున్నారని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జమ్మికుంట జోన్ కమిటీ సమావేశం కొప్పుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దశాబ్దాల పాటు ప్రజలు కష్టించి, పన్నుల ద్వారా నిర్మించుకున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్ముతూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రైల్వే, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, బొగ్గు తదితర సంస్థలను అమ్ముతూ, నిర్వీర్యం చేస్తూ ఆఖరికి దేశ రక్షణ విషయంలో మీన వేషాలు లెక్కిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే అగ్నిపథ్‌ను తీసుకొచ్చారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికారని, కనీసం స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు కూడా అమలు చేయడం లేదని, జీఎస్టీ పేరుతో పేద ప్రజల నుండి డబ్బులు గుంజుతున్నారని, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచారని, నిత్యావసర వస్తువులపై కూడా జీఎస్టీ పేరుతో అధిక భారం మోపుతున్నారని అన్నారు. పాలు, పెరుగు, ఇంట్లో వాడే సామాగ్రిపై కూడా జీఎస్టీ వేయడం సిగ్గు చేటని అన్నారు. సంవత్సర కాలం పాటు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా రైతులకు హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. ఉద్యమంలో మరణించిన రైతులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే ఉపసంహరించాలని, అన్ని పంటలకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అనేక హామీలు ఇచ్చి ఆచరణలో విఫలమైందన్నారు. కేజీ టు పీజీ విద్య, నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్ రూం, ఇల్లు వెంటనే అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లో రైతులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారని, ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సాదాబైనామాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై నికరమైనటువంటి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వాసుదేవ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ సభ్యులు, కొప్పుల శంకర్, బాసిర సంపత్ రావు, చెల్పూరి రాములు, దండిగారి సతీష్, జక్కుల రమేష్, తిప్పరబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.




## కొత్తపల్లిలో విద్యుత్ బిల్లు చెల్లింపు కేంద్రం ప్రారంభం

-- విద్యుత్ బిల్లు చెల్లింపు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:

విద్యుత్ బిల్లు చెల్లించే కేంద్రాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి బ్రిడ్జీ కింద విద్యుత్ వినియోగదారుల బిల్లుల చెల్లించు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం కొత్తపల్లి బ్రిడ్జీ కింద విద్యుత్ బిల్లు చెల్లింపు కేంద్రం ప్రారంభించామని, వినియోగదారులు బిల్లు చెల్లింపు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, బొంగోని వీరన్న, రూరల్ ఏఈ, సబ్ ఇంజనీర్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్‌మెన్, ఏఎల్ఎం, జెఎల్ఎమ్ఎస్, ఆర్‌సి రమేష్, విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### ... పీడీఎస్‌యూ

**కెరమెరి,ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి అన్నారు. శుక్రవారం కెరమెరి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం విద్యా ప్రైవేటీకర కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ గత 48 ఏండ్లుగా పోరాటం చేస్తుందని అన్నారు. కాంమ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లలో, గురుకులాల్లో విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతూ వారి జీవితాలో చలగామాడుతుందన్నారు. కార్పొరేట్ అనకూల నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలినారు. అనంతరం పీడీఎస్‌యూ కెరమెరి మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కోటరిగి ఆధిత్య, ఉపాధ్యాక్షుడిగా రాజ్ కుమార్, సహాయ క్యాదర్శిగా కొడిపాక రపాలి, కోశాదికారిగా అక్షయ, కమిటి సభ్యులుగా మడావి అంజలి, గణేష్, శైలజ, సిద్దులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి బౌరే కళ్యాణ, జిల్లా నాయకులు దుర్గం అజయ్, పెందూర్ నితిన్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేసుల వివరాలను ఎప్పటికప్పుడు పొందుపర్చాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త :** జిల్లాలోని పోలీస్‌స్టేన్‌లో ఎఫ్ఐఆర్ కేసుల పరిశోధన వివరాలను సీసీటీఎన్‌ఎస్‌లో పొందుపర్చాలని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లాలోని పోలీసులకు నిర్వహించిన నేరవారి నేర సమీక్షలో పాల్గొని మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తిచేయాలని, గ్రామాల్లో అవగాహన సదస్సులను నిర్వహించాలని పలు సూచనలు చేశారు. అదే విధంగా అలవాటు పడిన నేరస్థులపై పీడీ యాక్టు నమోదు చేయాలని, డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి నేరాలు జరగకుండా సంబంధిత అన్ని పోలీస్‌స్టేషన్‌లలో నిఘా వ్యవస్థను పటిష్టపర్చాలని దీనికి గాను ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని పలుసూచనలు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలని, కోర్టులో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేయాలని, ఫిర్యాదులపై త్వరగా చర్యలు తీసుకుని బాధితులకు భరోసా కల్పించేలా కృషిచేయాలని తెలిపారు. ఈ సమీక్షలో ఏఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఏఎస్పి ఏఆర్ భీంరావు, డీఎస్పిలు కరుణాకర్, శ్రీనివాస్, నాగేందర్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, ఐటీకోర్ సిబ్బంది, పాల్గొన్నారు.




# మహిళల భద్రతకే షీటీం

### .... షీటీం ఇంచార్జి ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :** మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం ఇంచార్జి ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రూప్ కోచింగ్ విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమాదేవి, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# సాధాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** ఆసిఫాబాద్ మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మల్లికార్జున్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ మూడు నెలల కోసారి నిర్వహించే ఈ సమావేశంలో చర్చించించిన అంశాలను, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. అదే విధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల అందేలా చూడాలని ఆశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిపినప్పుడు ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ ప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.




# డబుల్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### ... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ నుండి ఆసిఫాబాద్ వరకు డబుల్‌రోడ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనరు కోనప్ప సంబంధిత అధికారులకు తెలిపారు. శుక్రవారం క్రాస్‌రోడ్ నుండి పెద్దవాగు వరకు ప్రారంభమైన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాపోకలకు ఇబ్బందులు కల్గకుండా ఒకవైపు గుంతల రోడ్డును ప్రోక్లినర్‌తో తొలగించి కొత్త రోడ్డు నిర్మించాలని, నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో చేపట్టాలని సూచించారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# అందరికి ఉపయోగపడే పనులు గుర్తించాలి

**జైనూర్,ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనుల్లో ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులను ఎంపిక చేయాలని సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్ అన్నారు. ఉపాధిహామి పథకం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టిన పనులపై శుక్రవారం జైనూర్ మేజర్ గ్రామ పంచాయతీలో పనుల ఎంపిపై గ్రామసభ నిర్వమించారు. ఈ గ్రామసభకు సర్పంచ్ పార్వతి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్ చేపట్టే పనుల గురించి వివరించారు. ప్రజలు రైతులు తెలిపిన పనులకే ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. పనుల ఎంపిక కోసమే ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పలు విషయాలపై చర్చించారు. ఈ గ్రామసభలో ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ అబ్బు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా కొనసాగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** జాతీయ 55వ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్రంలో ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయం ఆవరణలో వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజమల్లు, లక్ష్మణ్, అన్నపూర్ణ, రేవతి, గ్రంథాలయ సిబ్బంది సదానందం, వెంకటరమణ, సతీదేవి, మజీద్, తదితరులు ఉన్నారు.



# షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలి

### వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఈ నెల 25 నుండి ములుగు జిల్లా లో వైఎస్ఆర్‌టిపి అధినేత షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అన్న తిరుపతి, ఒద్దుల లక్ష్మి, దుగ్యాల ప్రవీణ్, ఎండీ. ఖాదర్, మెట్టు సురేష్, బల్ల ప్రతాప్, బాడిశ సువాస్, బాగే నరసింహులు, నాగేశ్వర్ రావు, చేను నరేష్, బాలకృష్ణ, పూనం సాయి తేజ, ఆకాశ్ పాల్గొన్నారు.

## తెరాసా నాయకులు దాడులు చేస్తే సహించేది లేదు

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటి మీద టీఆర్ఎస్, బీఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజు ఖానాపూర్ ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బిజెపి ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు ఆజ్మీర హరినాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ మీద వస్తున్న లిక్కర్ స్కాం అవినీతి ఆరోపణలు కప్పిపుచ్చుకోవడానికి బిజెపి నాయకులు, కార్యకర్తలపైన టీఆర్ఎస్ గుండాలు ఎలాంటి దాడులు చేసినా తిరిగి మేము ప్రతిదాడులు చేస్తే తట్టుకోలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, ఖానాపూర్, పెంబి, జన్నారం మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, తులల సదాశివ్, గోలిచంద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిడాల సుధాకర్, ఉపాధ్యక్షులు ఎనుగందుల రవి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపుల ఉపేంధర్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సందుపట్ల శ్రావణ్, ఐటిసెల్ కన్వీనర్ కొండ సురేష్, కడెం మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేంధర్, కిషన్ మోర్చ అధ్యక్షులు ముక్కెర గంగాధర్, కోశాధికారి తిరుమలయ్య, బిజెపి నాయకులు వన్నెల సురేష్, గరిగంటి సాయి, వంగ నర్సయ్య, నారవేణి సాయి, పాల్గొన్నారు




## తెలంగాణలో రైతే రాజు

### - రైతులకు అండగా సిఎం కేసీఆర్
### - ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :

తెలంగాణలో రైతే రాజని, రైతులకు సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాం నాయక్ అన్నారు.



శుక్రవారం రోజు కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్, ధర్మాజిపేట్, కడెం పెద్దూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం నడుస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలిచారన్నారు. రైతుబంధు, రైతుభీమా లాంటి పథకాలతో ఆసరాగా సిఎం కేసీఆర్ ఉన్నారన్నారు. పత్రీ ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమలో కడెం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థినిలకు బస్‌పాస్ సౌకర్యం కల్పించాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహం విద్యారణ్థినిలు ప్రతీరోజు కిలోమీటరు దూరం నడిచి తాము చదువుకుంటున్న జడ్పిఎస్ఎస్ బాలికల పాఠశాలకు వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉందని, వారికి బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని వైఎస్ఆర్ తెలంగాణ పారణ్ట నిర్మల్ ఎస్టీసెల్ అధ్యక్షులు సిద్ధార్థ నాయక్ కోరారు. రోడ్డు వెడల్పు పనులు జరుగుతుండడంతో రోడ్డు అస్తవ్యస్థంగా ఉందని, ఆ రోడ్డు గుండే వెళ్లే వారికి ఏమీ ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. విద్యారి ధనిలు వారి పుస్తకాలను చాలా దూరం మోయలేక పోతున్నారని వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా డిపో మేనేజర్ విద్యార్థినిలపై దయతలచి బస్సుపాస్ సౌకర్యం కల్పించాలని సిదార్థనాయక్ అన్నారు.

## డిజిటల్ ధృవీకరణ పత్రం అందజేత

నిర్మల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా యుబిడి డిజిటలైజ్డ్ జనన, మరణ ధృవీకరణ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా అందజేస్తుంది. ఇందులో



భాగంగా మొట్టమొదటి డిజిటల్ ధృవీకరణ పత్రాన్ని దిలావర్‌పూర్ మండలంలోని స్థానిక ఎంపివో కార్యాలయంలో దిలావర్‌పూర్ మండల సాంగ్వి గ్రామస్తునికి డిజిటల్ మరణ ధృవీకరణ పత్రాన్ని ఎంపివో అజీజ్‌ఖాన్ అందజేశారు. అనంతరం ఎంపీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ జనన, మరణ ధృవీకరణ పత్రాలలో భాగంగా సంబంధిత కుటుంబ సభ్యులకు మరణ ధృవీకరణ పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందుటకు స్థానిక మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని, అట్టి డిజిటల్ ధృవీకరణ పత్రాలను గ్రామపంచయాతీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంగ్వి పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ లాటెంట్ పరీక్ష పత్రాలు విడుదల

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని సేయింట్ థామస్ స్కూల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్లను జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ టెస్ట్‌ను వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8,9,10 తరగతులకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

నిర్మల్, ప్రభాతవార్త :

తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆదిలాబాద్ జిల్లా కమిటి ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కళాశాల విద్యార్థులు దిలావర్‌పూర్ డిప్యూటీ తహసిల్దార్ పుష్పకు వినతిపత్రం అందజేశారు. కళాశాల విద్యార్థులు దూరప్రాంతాల నుంచి రావడంతో మధ్యాహ్న భోజనం సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, విద్యార్థులకు ఖచ్చితంగా మధ్యాహ్న భోజనం అమలు చేయాలని టిజివిపి తరపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన, మధ్యతరగతి, పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజివిపి అధ్యక్షులు డి.శివానంద్, ఉపాధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి డి.అరవింద్, మహిళా కమిటి అధ్యక్షులు డి.రోహిణి, ఉపాధ్యక్షులు ఈ.నాగలక్ష్మి, కార్యదర్శి కె.సరోజ, శివాని, టిజివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫ్యాన్ల వితరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

దిలావర్‌పూర్ మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలకు లయన్స్‌క్లబ్



ఆధ్వర్యంలో 10 ఫ్యాన్లను వితరణ చేశారు. లయన్స్‌క్లబ్ అద్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థుల కొరకు ప్యాన్లను వితరణ చేసిన లయన్స్‌క్లబ్ సభ్యులకు ప్రత్యేక అధికారిణి అపర్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు నాందేవ్, అనంతస్వామి, గంగాధర్, వినోద్ కుమార్, నరసింహ చారి, నరేష్, వెంకటరమణరెడ్డి, మురళీధర్, రాఘవులు, రాజేశ్వర్‌రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్ ఇంటిపై దాడి హేయమైన చర్య

### - డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ కిరణ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

హైదరాబాద్‌లో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గుండాలు దాడి హేయమైన చర్య అని డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డా.కిరణ్ ఆరోపించారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి కుల అహంకారం పెరిగిపోయిందని, ఆ అహంకారంతోనే దాడి చేశారన్నారు. ఎంపి తల్లితో పాటు మహిళా స్టాఫ్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ప్రముఖ ప్రజాప్రతినిధి ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తలు గుండాయిజం ప్రదర్శించడం తగదన్నారు. ఇలాంటి దాడులు ముమ్మందు జరుగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపి అరవింద్‌కు సీఎం కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మానసిక వ్యాధులపై అవగాహన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భైంసా పట్టణంలోని గురుకృపా వొకేషనల్ జూనియర్ కాలేజీలో శుక్రవారం విద్యార్థులకు మానసిక వ్యాధులపై అవగాహన కల్పించారు. నిర్మల్ జిల్లా మానసిక ఆరోగ్య అధికారి సురేష్ అల్లాడి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అంద జేశారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకొని చదివిన విష యాలను మరిచిపోకుండా గుర్తు ంచుకోవాలంటే మరోసారి పున:శ్చరణ చేసుకోవాలని సూచి ంచారు. పరీక్షల పట్ల భయం, ఆందోళనకడు గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా.రామకృష్ణగౌడ్, ప్రిన్సిపాల్ సాయినాథ్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్వింటాళ్ల పత్తికి కనీస మద్దతు ధర రూ.15వేలు ఇవ్వాలి

### -ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్

**బోథ్, ప్రభాతవార్త:**

క్వింటాళ్ల పత్తికి కనీస మద్దతు ధర రూ.15వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఈశ్రం కార్డు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. బోథ్ మండలం (ఐఎల్ఎం



ఇంటర్ నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్) మండల కో ఆర్డినేటర్ సిరిపురం దాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అందరూ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశం పత్తి ఉత్పత్తిలో పని చేసే కార్మికులకు సామాజిక న్యాయం గౌరవ ప్రదమైన వేతనం ఇవ్వాలన్నారు. అలాగే పత్తి పండించే రైతులకు కనీసం క్వింటాలుకు పత్తికి మద్దతు ధర రూ.15వేలు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలన్నారు. ముఖ్యంగా పిల్లలను పనిలో పంపకుండా వారిని బడికి పంపించాలన్నారు. కార్మిక చట్టాలను అమలు పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కో ఆర్డినేటర్ రాథోడ్ ప్రేమ్, శ్యామ్‌రావు, రైతులు కూలీలు, పాల్గొన్నారు.

## మా కలను నెరవేర్చిన ఎమ్మెల్యేకు ఎప్పుడు తోడుగానే ఉంటాం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మా కలను నెరవేర్చిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు ఎప్పుడు



తోడుగానే ఉంటామని తలమడుగు మండలంలోని రత్నాపూర్ గ్రామస్తులు అన్నారు. ఆయా మండలాల్లో ఆయా గిరిజన గ్రామాకు 40 బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.42.29కోట్లతో నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, తలమడుగు కన్వీనర్ తోట వెంకటేష్, రైతు బంధు అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగాధర్, రత్నపూర్ సర్పంచ్ రాంబాయి, పల్లవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**బోథ్, ప్రభాతవార్త:**

బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజక వర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. అలాగే సీహెచ్‌సీ ఆస్పత్రికి డాక్టర్‌ను నియమించాలని మండల కేంద్రంలో ఆదివాసీ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ప్రకటనలో తెలిపారు.



## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జిల్లాలోని గల 44వ జాతీయ రహదారిపై మావల సమీపంలోని మావల సమీపంలోని బైపాస్ రోడ్డుపై గ్యాస్ సిలిండర్ల లారీని కంటైనర్ ఢీ



కొట్టింది. దీంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సిలిండర్లు రహదారిపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సిలిండర్లు మొత్తం రోడ్డుపై పడడంతో ఏ ఒక్కటి లీకైనా పేలితే భారీ నష్టం సంభవించేది. కంటైనర్ మిషన్ భగీరథ పైప్‌ను ఢీకొనడంతో ఉవ్వెత్తున పైపు నుంచి నీళ్లు విరజమ్మెుతు పెద్ద మొత్తంలో నీళ్లు నేలపాలయ్యాయి. డ్రైవర్‌కు, క్లీనర్‌కు గాయాలు కావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## సుంకిడి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఓటు హక్కుపై అవగాహన

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై శుక్రవారం అవగాహన సదస్సును



తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ నిర్వహించారు. ఓటు హక్కుపై పలు విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి మండల జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్, స్థానిక సర్పంచ్ మహేందర్ వెంకన్న యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## దివ్యాంగులకు బస్సు పాసులు

**బోథ్, ప్రభాతవార్త:**

మండలానికి చెందిన చుట్టూ పక్కల వికలాంగులకు శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బస్సు పాసులను జారీ చేయనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ డిపో యాజమాన్యం ప్రకటించింది. ఈ అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని సదరన్ సర్టిఫికెట్‌లతో మండల పరిషత్‌కు రావాలని ప్రకటనలో తెలిపారు.

## ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులకు అవగాహన

**భైంసారూరల్, ప్రభాతవార్త :** భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో శుక్రవారం ఆయిల్‌ఫామ్ తోటల సాగుపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధ్బంగా ఏవో రామచందర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ డ్రిప్పు ద్వారా నీటిని మొక్కలను ఎలా అందించాలని, ఎరువులను ఎంత మోతాదులో వాడాలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతాజీ, ఏవో రామచందర్, ఏఈఓ సౌమ్య, కో ఆర్డినేటర్ నాగభూమషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని ఒకరి మృతి

**భైంసారూరల్, ప్రభాతవార్త :** భైంసా మండలంలోని మాంజ్రి గ్రామానికి చెందిన సిరం లక్ష్మణ్(29) గురువారం తన ఇంటోలన ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటింభీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న లక్ష్మణ్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. ఈ క్రమంలో తాగిన మైనంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్లాబు కొక్కేనికి తాడుతో ఉరేసుకుని మృతిచెందాడు

# ఆదిలాబాద్ వార్త

## బాసర ఆలయ ఈఓకు ఘనంగా సన్మానం

**బాసర, ప్రభాతవార్త :**

ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన బాసర ఆలయ ఈవో విజయ రామారావును హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో శుక్రవారం పాకాల ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాకాల ఫౌండేషన్ చైర్మన్,, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పాకాల రామచందర్, అడెల్లి దేవస్థానం చైర్మన్ చందు, మాజీ కౌన్సిలర్ అకోజి కిషన్, ఎంపిపి అద్వాల రమేష్, గుడాల గంగారెడ్డి, అరుణ్‌కుమార్, పాకాల మణికంఠ, తదితరులు ఉన్నారు.

## వైద్య విద్యార్థికి ఘన సన్మానం

**ముథోల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన ముథోల్‌లో శుక్రవారం అయ్యప్ప సేవా సమితి



ఆధ్వర్యంలో వైద్య విద్యార్థి యోగేశ్వరన యాదవ్‌కు ఘనంగా సన్మానించారు. కుభీర్ మండలం రాజూరా గ్రామానికి చెందిన పిరాజి దుర్గాబాయిల కుమారుడు యోగేశ్వర్ యాదవ్ ప్రయాళిక బద్దంగా చదివి ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించాడు. దీంతో ముథోల్‌కు వచ్చిన యోగేవ్వర్‌కు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి పోతన్న యాదవ్, ముథోల్ అయ్యప్ప సేవ సమితి సభ్యులు, పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో సమస్యలు పరిష్కరించాలని వినతి

**ముథోల్, ప్రభాతవార్త :**

భౌంసా మున్సిపాలిటిలో అపరిష్కృతంగా ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ముథోల్ నియోజకవర్గ టీజేఎస్ ఇంచార్జి సర్దార్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ జాబీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విలాస్, సతీష్, మనీష్, విశాల్, సంతోష్, పోతన్న, యాదవ్, మహేష్ యాదవ్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు కాపాడటం మన బాధ్యత

### ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్

**ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :**

బాలల హక్కులు కాపాడే బాధ్యత మనందరి బాధ్యతని ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ అన్నారు. ములుగు మండలంలోని జంగాలపల్లి హైస్కూల్‌లో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రధానకూడలి వద్ద విద్యార్థులు వర్తులాకారంగా నిలబడి బాలల హక్కులు, బాలకార్మిక వ్యవస్థ నిరూ ్మలన, బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేదింపుల నివారణకు ఫోక్సో చట్టం మొదలైన అంశాల గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, బేటి బచావో బేటి పడావో అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ ఆవుట్‌రిచ్ వర్కర్ స్వర్ణలత, రాంబాబు, సర్పంచ్ మసరగాని అనితరాణి, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో టెండర్లు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయ ఆవరణలో వివిధ వ్యాపారాల నిర్వహణకు శుక్రవారం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో టెండర్లు నిర్వహించారు. ఈవో డి.కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో టెండర్లు జరిగాయి. ఈ టెండర్లలో భక్తులకు బెల్లం మరియు పూజాసామాగ్రి విక్రయించుకొనుటకు రెండు సంవత్సరాలకు గాను టెండర్లు నిర్వహించగా గత సంవత్సరం రూ.1,70,00,500లు రాగా ఈసారి రూ.1,87,20,000లకు సిరిసిల్లకు చెందిన కుసుమ అనిల్ టెండర్ దక్కించుకున్నాడు. అలాగే భక్తులచే సమర్పించబడిన దేవస్థానానికి చెందిన కొబ్బరి ముక్కలు పొందు లైసెన్స్ హక్కుకోసం గత సంవత్సరం రూ.1,00,11,000లు రాగా ఈ యేడు రూ.1,10,00,000లకు వేములవాడకు చెందిన పులి రవికుమార్‌గౌడ్ దక్కించుకున్నారు.



స్వామివారి అనుబంధ దేవాలయం భక్తులచే సమర్పించబడి దేవస్థానానికి చెందిన కొబ్బరి ముక్కలు పొందే లైసెన్స్ హక్కు కు గత సంవత్సరం రూ.65,55,555లు రాగా ఈ యేడు రూ.81,55,555లకు వేములవాడకు చెందిన పులి రవికుమార్‌గౌడ్ దక్కించుకున్నారు. స్వామివారి ప్రధాన దేవాలయం మరియు అనుబంధ దేవాలయాలలో భక్తులచే సమర్పించబడు ఒడిబియ్యం, పసుపు కలిపిన బియ్యం, బెల్లం మరియు ఎండు కొబ్బరి పొందు లైసెన్స్ హక్కుకోసం గత సంవత్సరం రూ.48,80,000లు రాగా, ఈ సంవత్సరం రూ.1,35,55,556కు వేములవాడ మండలం మారు పాకకు చెందిన ముడికె నరేష్ టెండర్ దక్కించు కున్నారు. అలాగే స్వామి వారి ప్రధాన దేవాలయమునకు వాయువ్య దిశలో మెయిన్ రోడ్డువైపు దేవస్థానానికి చెందిన పాత విచారణ కార్యా లయం బిల్డింగ్ నందు వ్యాపార నిర్వహణ లైసెన్స్ హక్కుకు గత సంవత్సరం 15,00,000లు రాగా, ఈసారి రూ.25,60,0116కు వేములవాడకు చెందిన గోరంట్ల స్వప్న టెండర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వహక ఇంజనీర్ యం.రఘునందన్, లీజెస్ పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, ప్రోటోకాలు పర్యవేక్షకులు శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్లు రవీందర్, నరేందర్ పాల్గొన్నారు.

## మూడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ముత్తారం, ప్రభాతవార్త.**



మండలంలోని జిల్లెలపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం సింగల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి వాటిని ప్రారంభించారు. ప్రభుత్వం మద్ధతు ధర గ్రేడ్ ఎకు 2060 రూపాయలు, కామన్‌కు 2040 రూపాయలు ఇస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్, ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, సర్పంచ్‌లు సముద్రాల రమేష్, పులిపాక నగేష్, ఉప్పు సుగుణ శ్రీనివాస్, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, సంఘం పాలక సభ్యులు మద్దెల వెంకట లక్ష్మి, రాజయ్య, ఎంపిటిసి అల్లం తిరుపతి, సీఈవో దాసరి ప్రసాద్, ఉప సర్పంచ్‌లు, రైతు కన్వీనర్లు, గ్రామ అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులున్నారు.

## ఎట్టి పరిస్థితుల్లో జడ్పి చైర్మన్ పుట్ట మధు పార్టీ మారరు

**- ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య**

**ముత్తారం, ప్రభాతవార్త.**



పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఎట్టి పరిస్థితుల్లో తెరాసా పార్టీ నుంచి మారరని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... జడ్పి చైర్మన్ పుట్ట మధుపై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. జడ్పి చైర్మన్ పుట్ట మధుకు రాజకీయ అండగా నిలిచింది సిఎం కెసిఆర్ కుటుంబమేనని అన్నారు. కొన్ని మీడియాలలో జడ్పి చైర్మన్ పుట్ట మధు తెరాసా పార్టీ నుంచి మారుతారని వస్తున్న వార్తలు అవాస్తవమని, ప్రజలు ఈ వార్తలను నమ్మవద్దని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంథని నియోజక వర్గం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. కొందరు ఆయనపై గిట్టని వారు అదే పనిగా అసత్యపు ప్రచారాలకు దిగుతున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ.10లక్షలు మంజూరు చేయాలని కోరగానే స్పందించి మంజూరు చేసీ జీవో కూడా జారీ చేశారని, దీన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి ప్రచారాలకు కొందరు పని గట్టుకొని దిగుతున్నారని అన్నారు. మంథని నియోజక వర్గంలో తెరాసా పార్టీ నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని జక్కుల ముత్తయ్య అన్నారు

## రసాభాసగా గ్రామ సభ

**- సమన్వయంతో పని చేసుకోవాలి: ఎంపిపి**

**ముత్తారం, ప్రభాతవార్త.**



రసాభాసగా శుక్రవారం జరిగిన మండలంలోని దరియాపూర్ గ్రామ సభ కొనసాగింది. ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీవో వేణు మాదవ్‌లు ఈ గ్రామ సభను గ్రామస్తుల సమక్షంలో చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి పలు అభివృద్ధి పనుల మంజూరుపై చర్చిస్తుండగా గ్రామస్తులు నిలదీశారు. ఈ క్రమంలో కొంత ఆందోళన పరిస్థితి నెలకొంది. వెంటనే ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిడిఓ, ఎంపీవో జోక్యం చేసుకున్నారు. గ్రామస్థులకు నచ్చజెప్పారు. అందరూ సమన్వయంతో పని చేసుకుంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని, ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనెకుమార్, స్థానిక సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్, ఉప సర్పంచ్‌తోపాటు గ్రామస్తులు కొంకటి మల్లయ్య, తిత్తుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తున్న కెసిఆర్ సర్కారు

**- దళితులకు అధిక ప్రాధాన్యతనిస్తున్న బిజెపి**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రాష్ట్రంలోని దళితులను కెసిఆర్ సర్కారు అన్ని రకాలుగా మోసం చేస్తుందని, దళితులకు ఇచ్చిన ఏ ఒక్క మాట నిలబెట్టుకోవడం లేదని, కేవలం ఎన్నికల సమయంలోనే వారిని మభ్య పెట్టేందుకు ఏవో పథకాలు తీసుకు వస్తుందని బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ, దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, బస్తీ సంపర్క్ అభియాన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ జాడి బాల్ రెడ్డి అన్నారు. బిజెపి దళిత మోర్చ పిలుపు మేరకు రామగుండం కార్పొరేషన్ శాఖ అధ్యక్షులు దొబ్బెడ కమలాకర్ ఆధ్వర్యంలో 30వ డివిజన్‌లో బస్తీ సంపర్క్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత దళితులకు అన్ని రకాలుగా ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రపతిగా దళితుడైన రాంనాథ్ కోవింద్, ఇప్పుడు మహిళా నాయకురాలు ద్రౌపరి ముర్మును చేశారని, అంతేగాకుండా కేంద్రక్యాబినేట్‌లో 12 మంది దళితులకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్క దళిత బిడ్డ బిజెపికి అండగా నిలిచి రాష్ట్రంలో సైతం అధికారంలోకి వచ్చేలా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, సొమారపు అరుణ్ కుమార్, కోదాటి ప్రవీణ్, పంగా రవి, శీతకారి చంద్రశేఖర్, బీమా సుధీర్ తదితరులున్నారు.

# అంబాల ప్రభును సన్మానించిన హామాలీ సంఘం నాయకులు

**- జాతీయ కళా రత్న అవార్డు ఎంపిక కావడం గర్వకారణం**

**- హామాలీ సంఘం నాయకుడు జక్కుల రమేష్ యాదవ్**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అంబాల ప్రభాకర్(ప్రభు) జాతీయ కళా రత్న అవార్డుకు ఎంపిక అవడం గర్వకారణమని హామాలీ సంఘం నాయకుడు జక్కుల రమేష్ యాదవ్ అన్నారు. జమ్మికుంట ట్రాన్స్ పోర్టు బజార్ హామాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హామాలీ సంఘం కార్యాలయంలో మండలంలోని మడిపల్లిగ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్‌కు బహుజన సాహిత్య అకాడమీ వారు ఈనెల 31న తేదిన ఢీల్లీలో జరిగిన సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా జాతీయకళా రత్న అవార్డు అందుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జమ్మికుంట ట్రాన్స్‌పోర్ట్ బజార్ హామాలీ సంఘం అధ్యక్షులు



జక్కుల రమేష్ యాదవ్ మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా సమాజ సేవలో అనేక సామాజిక సేవలో ముందుంటూ జర్నలిస్ట్‌గా ఆర్టిస్ట్‌గా డప్పు వాయిద్య కళాకారునిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు నిరంతర సేవ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తనకంటూ ఒక ముద్రను వేసుకున్నడని ఎంతో మంది పేద విద్యార్థులు గురుకుల పాఠశాలలో చదువుకునేందుకు సీట్లు ఇప్పించాడని వారికి తోడ్పాటును అందించారని, ప్రభు అంటే గర్వం కాదని గౌరవం అనే విధంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఉంటాడని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వారిసాయం ఎల్లవేళలా అవసరమని, రానున్న రోజుల్లో మరెన్నో అవార్డులు రావాలని, నామినేటేడ్ పోస్టుల్లో ఉండా లని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హామాలీ సంఘం కార్మికులు సిరికొండ మధనయ్య, సిరికొండ పోచయ్య, చల్ల ప్రభాకర్, చల్ల కుమార్, మరపల్లి కిరణ్, పుల్ల రజాక్, దగడ్ సాయి, సాగర్, రాజు, సుభాస్, శ్రీశైలం, రమేష్, రాజేందర్, రాజయ్య, రఫీక్, గుమస్తాలు పాల్గొన్నారు.

## కార్మిక రత్న అవార్డుకు గ్రహీతకు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

కార్మిక రత్న అవార్డు గ్రహీత సింగరేణి ఓసిపి 1 యాక్టింగ్ ఫోర్‌మెన్ జక్కుల దామోదర్ రావుకు శుక్రవారం స్థానిక స్పందన మోడల్ స్కూల్‌లో ఘన సన్మానం లభించింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ శ్యాం పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత జక్కుల దామోదర్ రావుకు ఎస్ఐ శ్యాం పటేల్ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఇదే కార్యక్రమంలో ట్రస్మా ఉపాధ్యక్షుడు టంగుటూరు రాజయ్య దామోదర్ రావుకు శాలువాలు కప్పి, మెమోంటో అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, పీఈటి పాశం ఓదెలు ఉన్నారు.

# ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఐడిటిఆర్( ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్స్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్) అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్‌లో మరింత ఎక్కువ మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. శుక్రవారం తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ఐడిటిఆర్ వార్షిక సాధారణ సమావేశం సొసైటీ మెంబర్స్‌తో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. గత సంవత్సరం జూలై 1 నుంచి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెలాఖరు వరకు 405 మందికి శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యారని ఐటిడిఆర్ బాధ్యులు జిల్లా కలెక్టర్‌కు చెప్పారు. వీరిలో 295 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని, 172 మందికి ప్లేస్‌మెంట్ కల్పించామని ఐటిడిఆర్ బాధ్యులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గత సంవత్సరం ఐటిడిఆర్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు సాధించిన పురోగతి వచ్చే సంవత్సరం చేపట్టబోయే కార్యక్రమాలను కలెక్టర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు డ్రైవింగ్‌లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంచేందుకు రాష్ట్ర మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐటిడిఆర్ సామర్థ్యం మేరకు బ్యాచ్‌లను పెంచి శిక్షణ ఇవ్వాలన్నారు. ఐటిడిఆర్ ఆదాయం పెరిగేలా ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఐటిడిఆర్ తెలంగాణాకే మణిహారం అని, సిరిసిల్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో డ్రైవింగ్ శిక్షణ, పరిశోధన కేంద్రంలో శిక్షణ పొందడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్న విషయం యువతకు వెళ్లేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఆర్ సొసైటీ సెక్రటరీ నుజుం రియాజ్, కోశాధికారి అనురాగ్ కనుస్గో, మెంబర్ లీగల్ ఆశిస్ మిశ్రా, సభ్యులు అమిత్ జైన్, మీనా ఆర్ఎస్, సి.రమేష్, సీతారాములు, జె.గణేష్, రాజు, సంగ్వి, బెన్నూర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, కాంట్రాక్టర్లతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** తెలంగాణలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, కాంట్రాక్టర్లతో రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజలకు సత్వర పోలీసు సేవలు అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని హంగులతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాలు డిసెంబర్ నాటికి పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్, హౌసింగ్ బోర్డు అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయాలతో పాటు ఎస్పీ రెసిడెన్సి మరియు ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కూడా త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్లాన్ ప్రకారం మాత్రమే నిర్మాణ పనులు జరగాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎస్పీలు, కమిషనర్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు ఎస్పీ చంద్రయ్య, హౌసింగ్ బోర్డు ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** గ్రామాలలో నాటిన మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని చౌలమద్ది గ్రామ శివారులో నాటిన మల్టిలేయర్ ఏవెన్యూ ప్లాంటేషన్‌ను, రికార్డులన పరిశీలించారు. జాతీయ రహదారికి ఇరువైపుల నాటిన మొక్కలకు ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలన్నారు. నాటిన మొక్కలను పశువులు తినకుండా ఇంకా ఏవిధంగానైనా చెడిపోకుండా టీ గార్డలను ఏర్పాటు చేయాలని తగు జాగ్రత్తలు సూచించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను తెలుసుకుని నీడ నిచ్చే వాటితో పాటు పూల మొక్కలను పెంచాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ గడ్డం



లింగారెడ్డి, ఎపిడి శివాజీ, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఏపిఒ తిరుపతిరావు, కార్యదర్శి రవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పురోభివృద్ధికి పాటు పడాలి

**- ఆర్జీ I జిఎం కల్వల నారాయణ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు సింగరేణి పురోభివృద్ధికి మరింత పాటు పడాలని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అన్నారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ కింద ఆర్జీ 1 పరిధిలో 9 మంది డిపెండెంట్లకు మంజూరైన కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం కల్వల నారాయణ అందజేశారు. తొమ్మిది మందిలో ఒక మహిళ, 8 మంది పురుషులున్నట్లు, వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని జిఎం తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ పిఎ దేవాచారి తదితరులున్నారు.

# గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**- కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** గర్భిణీలు అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రం సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ అన్నారు. తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు, అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న భోజనం ఎలా ఉందో శుక్రవారం గర్భిణీలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల కోసం తయారు చేసిన భోజనం పరిశీలించారు. గర్భిణీగా నమోదు చేసుకున్నప్పటి నుండి అంగన్‌వాడీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య పరీక్షలు ప్రాథమిక ఆర్యోగ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో రకాల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. డెలివరికి వెళ్లడం ద్వారా అనవసరంగా ఆపరేషన్లు చేయించుకోవడం ద్వారా ఆరోగ్య నష్టాలు ఎక్కువ అని తెలిపారు. కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రజన్ హాజరు కాగా ఆమెతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఉత్తరప్రదేశ్ లో గర్భిణీలకు ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారని అడిగారు. ఆమె మాట్లాడుతూ.... తన మొదటి ప్రసవాన్ని తన స్వగ్రామంలో చేసుకోవడం జరిగిందని, ఇప్పుడు రెండవ ప్రసవం అయ్యే వరకు ఇక్కడే ఉంటానని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులను కూడా అందిస్తున్నారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రతి రోజు పౌష్టికాహారాన్ని, పాలను ఇస్తున్నారని, చిన్న పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు ఇస్తున్నారని తెలిపారు. అనంతరం ఇతర మహిళతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రసవానికి రావడం ద్వారా సాధారణ ప్రసవానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లడం ద్వారా అనవసరంగా డబ్బులను చెల్లించవలసి వస్తుందని, అదే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవడం ద్వారా ఆ డబ్బులను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ప్రసవం అనంతరం ప్రభుత్వ కేసీఆర్ కిట్, ప్రోత్సహకాలను పొందవచ్చని అన్నారు. అంగన్‌వాడీలో అందించే పాలు, గుడ్డుతో కూడిన సంపూర్ణ భోజనాన్ని గర్భిణీ, బాలింతలకు ప్రతి రోజు తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతూ... గర్భిణీలకు పాలు, గుడ్డులతో కూడిన పౌష్టికాహారాన్ని ప్రతి రోజు ఇవ్వాలని అన్నారు. మూడేళ్ళలోపు పిల్లలకు బాలామృతం, కొడిగుడ్డును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. సబితా కుమారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, ఏసిడిపిఒ సరస్వతి, ఎంపిడివో రవీందర్ రెడ్డి, తహశీల్దార్ కనకయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, సర్పంచ్ నీలమ్మ, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ నాగరాజు, రోమిల పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అరికట్టేందు తగిన చర్యలు తీసుకుంటున్నాం

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**



**నిర్మల్, ప్రభాతవార్త :** అక్రమ లే అవుట్లు, అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. లే అవుట్స్ నిర్మాణాలు చేపట్టే వారు డిటిసిపి పర్మిషన్ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, లే అవుట్స్ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. 2019 కొత్త మున్సిపాలిటి చట్టం ప్రకారం నడుచుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో అక్రమ లే అవుట్లు, అక్రమ నిర్మాణాలు అరికట్టేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం జిల్లా పాలనాధికారి సమావేశ మందరంలో లే అవుట్స్ ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాలనాధికారఇ మాట్లాడుతు ప్రభుత్వ నిషేదిత భూములలో లే అవుట్స్ చేస్తే సహించేది లేదని, అటువంటి వాటిని తక్షణమే తొలగించడం జరుగుతుందని తెలిపారు. లే అవుట్స్ చేయాలనుకుంటే కేవలం పట్టాభూమిలోనే అన్నివిధాలుగా అనుమతి పొంది ఉండాలని, ముఖ్యంగా డిటిసిపి అనుమతి తప్పనిసరి అని, పాతవి, కొత్తవి అన్నింటికి పర్మిషన్ కొరకు డిటిసిపి లో దరఖాస్తు చేసుకోవాలని, వాటిని స్క్రూటిని చేసి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. నిబందనల ప్రకారం లేకపోతే పర్మిషన్ ఇవ్వడం జరుగదని అన్నారు. ఒకవేళ ప్లాట్స్ అమ్మడం జరిగితే ఎలాంటి నష్టం జరుగకుండా నిబంధనలకు అనుగుణంగా రీ డిజైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో తమకు యజమానులతో ఎటువంటి విబేదాలు లేవని, భవిష్యత్తులో ప్లాట్ల కొనుగోలుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, రెవెన్యూ డివిజన్ అధికారి స్రవంతి, తహాసిల్దార్‌లు మున్సిపల్ కమీషనర్, లే అవుట్ యజమానులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఆకస్మికంగా పర్యటించిన అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్

**ఓదెల, ప్రభాత వార్త:** ఇందుర్తి, శానగొండ గ్రామాలలో శుక్రవారం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా పర్యటించారు. ఇందులో భాగంగా ఇందుర్తి, శానగొండ గ్రామంలో పర్యటించి తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీ, గ్రామాలలో పారిశుద్ధ్యం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... తెలంగాణ క్రీడా ప్రాంగణాలు అన్ని గ్రామాలలో 15 రోజులలో పూర్తి చేయాలని, నర్సరీ పనులు పూర్తి చేయాలని, గ్రామంలో ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సత్తయ్య, ఎంపివో అబ్దుల్ వాజీద్, గ్రామ సర్పంచులు అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, గుంటి సునీత శ్రీనివాస్, ఎంపిటిసి జీల తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

